www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 180 బుధవారం, మార్చి 26, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన



**వాషింగ్టన్,25 :**ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచా మని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనిక పరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని మిగతా2లో...

## పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

- స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు



2లో

# రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

**అపోహలు, వదంతులు నమ్మవద్దు**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ**



**హైదరాబాద్,మార్చి 25 :** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. మిగతా2లో...

# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

- మరిన్ని నౌకలు భారత్‌కు చేరుకునే అవకాశం
- పశ్చిమాసియా పరిస్థితులపై అఖిలపక్షంలో ప్రభుత్వం వివరణ
- సమస్య ఎదుర్కొనేందుకు ఉమ్మడిగా సాగాలని నిర్ణయం



**న్యూఢిల్లీ,మార్చి 25 :** భారతదేశ ఇంధన భద్రత స్థిరంగా ఉందని, అదనపు సరకుతో నౌకలు వస్తున్నాయని కేంద్ర అన్ని రాజకీయ పార్టీలకు భరోసా ఇచ్చింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్లమెంటు భవనంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఒక గంటా 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మిగతా2లో...

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల
- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా..?
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి



2లో

# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

- అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం
- స్వాధీనం చేసుకొని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం
- ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి



2లో



## కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

- ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు..?
- పునరుద్ఘాటించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,మార్చి 25 :** ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయ డంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, మిగతా2లో...

## కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

- 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన



**హైదరాబాద్,మార్చి 25:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి.

మిగతా2లో...



2లో

## ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

- అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు

# రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్ కొరత లేదు

- డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
- కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి



2లో

# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కాంగ్రెస్ నేతలు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ధర్మేంద్ర యాదవ్,జావెద్ అలీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, ఎల్‌జేపీ నేత అరుణ్ భారతి, డీఎంకే నేత పి.విల్సన్, ఆప్ ఎం సంజయ్ సింగ్, జేడీయూ నేత రాజీవ్ సింగ్, సంజయ్ ఝూ తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ నుంచి ఎవరూ హాజరుకాలేదు. అఖిలపక్ష సమావేశానంతరం కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సమావేశంలో అన్ని పార్టీలు చురుకుగా పాల్గొన్నాయని, ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, భారత్‌పై దాని ప్రభావంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్రంగా, సంపూర్ణంగా స్పందించిందని, విపక్షాలందరి ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరంగా సమాధానాలి చ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని సమర్థవంతగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతామని విపక్ష పార్టీలు హామీనిచ్చాయని చెప్పారు. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సమష్టిగా మద్దతు ఇస్తామని విపక్షాలు తెలిపాయి' అని రిజిజు వివరించారు. కాగా, దేశంలో ఇంధన భద్రత స్థిరంగా, దేశ ఇంధన అవసరాలకు సరిపడా ఉందని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం పేర్కొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సరకు కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో పాటు వివిధ దేశాలతో సంప్రదింపులు సాగిస్తున్నామని, నిరంతరాయ ఇంధన సరఫరాకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నాయి. ఎల్‌జీపీ లభ్యత, హోర్ముజ్ జలసంధి మీదుగా షిప్‌మెంట్‌పై సమావేశంలో విపక్షాల ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పరిస్థితి అదుపులోనే ఉందని, మరో నాలుగైదు రోజుల్లో నాలుగు నౌకలు పోర్టుకు చేరుకుంటాయని ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి ఇంధన కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించింది. అఖిలపక్షానికి హాజరైన అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, విపక్షాలతో ఏ సమయంలోనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. దేశ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విపక్షాలతో చర్చలకు తలుపులు తెరిచే ఉంటాయని రాజ్‌నాథ్ అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. యుద్ధంతో తలెత్తిన పరిణామాలు, ఇంధన భద్రతపై ఆందోళనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను విదేశాంగ కార్యదర్శి మిస్రీ అఖిల పక్ష నేతలకు వివరించారు. మొత్తం మీద.. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, దేశీయంగా ప్రజల ఆందోళనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని అఖిలపక్ష సమావేశం ఇచ్చింది.

# రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

రెగ్యులర్‌గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదా దారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జన్నార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.


# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**హైదరాబాద్,మార్చి 25 :** గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్దిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యుపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు.జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బ్జడెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ.5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

**జగిత్యాల,మార్చి 25 :** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షు డు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొ క్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచ నలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్



(మొదటి పేజీ తరువాయి)

యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా–ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్దే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా–ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్–టు–బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

(మొదటి పేజీ తరువాయి)

కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించి నప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

**హైదరాబాద్,మార్చి 25 :** ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడం కోసం అలవిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా సర్కారుపై నిప్పులు చెరిగారు. ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు తన ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్నదని ఆయన గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పేర్కొన్న మేరకు ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి ఇస్తుందని ప్రశ్నించారు. గత వారం రోజులుగా ఆశా వర్కర్లు ధర్నా చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం వారికి రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్‌ను కూడా బంద్ చేశారని విమర్శించారు. దాంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు 20 శాతం తగ్గాయని చెప్పారు. దీనిపై ప్రభుత్వ చర్యలు ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్‌ను ఎప్పటి నుంచి తిరిగి ప్రారంభిస్తారో చెప్పాలని నిలదీశారు.

# రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్ కొరత లేదు

**హైదరాబాద్,మార్చి 25 :** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

**హైదరాబాద్,మార్చి 25 :** పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# 28న ఎపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం




**అమరావతి,మార్చి 25 :** ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

# సిద్దిపేట్‌లో ఘనంగా వినయ్ -- శృతి ఎంగేజ్మెంట్ వేడుక




**బాలానగర్ మార్చి 26 ( పీపుల్స్ న్యూస్)** :సిద్దిపేట్ పట్టణంలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, రాజకీయ నాయకుల సమక్షంలో వినయ్ శృతి ఎంగేజ్మెంట్ వేడుక బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య అద్భుతంగా సాగింది. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోదరుడు మాధవరం రమాదేవి రాజేశ్వరరావు కుమారుడు వినయ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు తమ్ముని కూతురు శృతితో నిశ్చితార్థం జరుపుకున్నారు. ఈ శుభవేళలో ఇరు కుటుంబాలు సంతోషాన్ని పంచుకుంటూ నూతన దాంపత్య జీవితం వైపు అడుగులు వేస్తున్న జంటకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, అలాగే హరినాథ్, ఇజాజ్ భాయ్, బుర్రి యాదగిరి, పోచయ్య, ఖదీర్ బాయ్, అక్బర్ బాయ్ తదితరులు హాజరై జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు.వేదికను అందంగా అలంకరించగా, కుటుంబ సభ్యులు మరియు ఆత్మీయులు హాజరై వేడుకను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. సంగీతం, ఆనంద కిలకిలారావాలతో కార్యక్రమం సందడి నింపింది. ఈ ఎంగేజ్మెంట్ వేడుక కుటుంబ బంధాలను మరింత బలపరిచేలా, సంతోషాన్ని పంచేలా ఘనంగా నిలిచింది

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) మ్యాపింగ్ ప్రక్రియకు సహకారం అందించాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 25(పీపుల్స్ న్యూస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.బుదవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ములుగు నియోజకవర్గంకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 72.47 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు జాబితాలను అందించని రాజకీయ పార్టీల ప్రతినిధులు తక్షణమే అందించాలని ఆదేశించారు.అలాగే ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ సలీం, డి టి నితీష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ కొరత లేదు

**మొగుళ్ళపల్లి ఎస్సై ఎం సురేష్**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25( పీపుల్స్ న్యూస్)** :మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ప్రచారం జరుగుతున్న డీజిల్ పెట్రోల్ కొరత గురించి వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యమైనవి ఆధారరహితమైనవని ప్రజలకు తెలియజేయబడుతుంది.మొగుళ్ళపల్లి ప్రాంతంలో ఎలాంటి ఇంధన కొరత లేదు. అన్ని పెట్రోల్ బంకుల్లో డీజిల్ మరియు పెట్రోల్ సరఫరా సాధారణంగా కొనసాగుతోంది. కొంతమంది తప్పుదారి పట్టించే సమాచారాన్ని ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో అనవసరమైన ఆందోళన కలుగుతోంది.ప్రజలు ఈ విధమైన వదంతులను నమ్మకుండా, అధికారిక సమాచారం మీద మాత్రమే ఆధారపడాలని విజ్ఞప్తి చేయబడుతుంది. ఎవరైనా అసత్య ప్రచారం చేస్తే, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.ఎం సురేష్, ఎస్.ఐ, మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్

# కులగణన జరపాల్సిందే

**-బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిందే**
**-పార్లమెంట్ లో ప్రత్యేక చర్చ పెట్టాలి**
**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 25( పీపుల్స్ న్యూస్)** దేశవ్యాప్తంగా జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపడుతామని గత సంవత్సరం ఏప్రిల్ 30న కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నదని, ఏప్రిల్ ఒకటి నుంచి చేపట్టనున్న జనగణనలో బీసీ కులగణన జరపాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు దాఫాలుగా జనగణనను చేపట్టనున్న ప్రభుత్వం అందులో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను లెక్కిస్తూ..బీసీ కుటుంబాలను లెక్కించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం వైఖరిపై బీసీలకు అనుమానాలు ఉన్నాయన్నారు. బీసీల అనుమానాలను నివృత్తి చేయడానికి ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ కులగణనపై ప్రత్యేకంగా చర్చించి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలన్నారు. లేనియెడల దేశంలో బీజేపీ పార్టీని కాలగర్భంలో కలిపేందుకు బీసీ సమాజమంతా ఏకమవుతుందని హెచ్చరించారు. కులగణనపై భారతీయ జనతా పార్టీ రెండు నాలుకల ధోరణిని అవలంబిస్తుందన్నారు. బీసీ కులాల లెక్కింపు అనంతరం జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పేరుతో అక్రమంగా గుట్టల మట్టిని తరలిస్తున్న శేషారెడ్డి సత్యరెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్...**





**చిట్యాల ప్రతినిధి మార్చి 25(పీపుల్స్ న్యూస్):** చిట్యాల.... మండలంలోని నవాబుపేట శివారులోని రెండు గుట్టల మట్టిని అక్రమంగా తరలిస్తున్న శేషారెడ్డి సత్య రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ ఎం ఎల్ పార్టీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేస్తా ఉన్నాం ఇక్కడ ఉన్నటువంటి సహజ సంపదను కొల్లగొడుతూ గ్రిల్ ఫీల్డ్ హైవే రోడ్డు కు తరలిస్తున్నారు ఈ మండలంలో ఉన్నటువంటి మైనింగ్ అధికారులు ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు జిల్లా రెవెన్యూ అధికారులు జిల్లా మైనింగ్ అధికారులు జిల్లా ఫారెస్ట్ అధికారులు వీళ్ళ కొమ్ముకాస్తా ఉన్నారు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ సదర్ కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఇక్కడ గుట్టలకు ఉన్నటువంటి మట్టిని తరలించకుండా నిలిపివేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం . ఇక్కడ ఉన్నటువంటి సహజ సంపద తరలించడం వల్ల గుట్టలు కనుమరుగైపోతా ఉన్నాయి సహజ వనరులను తరలించడం అనేది సరైనది కాదు అని భవిష్యత్తులో వర్షాలు కూడా పరిస్థితి ఉండదని ఇక్కడ ఉన్నటువంటి రైతులకు పంటలు పండే అవకాశం కనుమరుగైపోతా ఉంటాయని ఆవేదన వ్యక్తం చేస్తాం ఉన్నాం గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వలన ఏ నిరుపేద ప్రజలకు ఉపయోగము తెలియజేయాలని అన్నారు టేకుమట్ల చిట్యాల రెండు మండలాలకు ఇక్కడ ఉన్నటువంటి సహజ సంపద అయినటువంటి గుట్టల మట్టిని తరలిస్తూ నిరుపేద రైతుల దగ్గర తక్కువ ధరకు అగ్రిమెంట్ చేసుకుని ఇష్టానుసారంగా తరలిస్తున్న వ్యక్తుల పైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు ఆందోళన సిద్ధమవుతామని తెలియజేస్తున్నాం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్. రామచందర్ మాదిగ పాల్గొన్నారు

# రేషన్ కార్డు దారులకు శుభవార్త..! తెలంగాణలో ఒకేసారి 3 నెలల ఉచిత రేషన్ పంపిణీకి సిద్ధం..!



**బాలానగర్ మార్చి 26 ( పీపుల్స్ న్యూస్)** :రాష్ట్రంలో వేసవి దృష్ట్యా మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండి. పోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది. సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన: దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు, సాధ్యాసాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది. సమస్యలు: ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అనుభవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు, రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు..డీలర్లు, హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది.కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేక పోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది. చౌకధరల రేషన్ కార్డు దారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించనుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన ఉచిత రేషన్‌ను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ ఇప్పటికే రాష్ట్రాలకు సూచనలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు లోపు లబ్ధిదారులకు అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఎందుకు ఈ నిర్ణయం..? రాబోయే వేసవిలో తీవ్ర ఎండల పరిస్థితి గోదాముల్లో భారీగా పేరుకుపోయిన ధాన్యం నిల్వలు ఈ రెండు కారణాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే తరహా నిర్ణయం గతంలో కూడా..! గత వర్షాకాలంలో కూడా ఇదే విధంగా ఒకేసారి రేషన్ పంపిణీ చేసి ప్రజలకు ఉపశమనం కలిగించారు. లబ్ధిదారులకు లాభం ఏమిటి..? ఒకేసారి 3 నెలల సరుకులు వరుసగా దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం లేదు వేసవిలో ఇబ్బందులు తగ్గింపు మొత్తంగా చూస్తే, ఈ నిర్ణయం పేద ప్రజలకు పెద్ద ఊరటనివ్వనుంది. అధికారిక ప్రకటన కోసం ఎదురుచూడండి..!

# దేవాలయం విద్యాలయం మధ్యన చెత్త నిలయం

**చరవీడని చరబండరాజు నగర్ లో అభివృద్ధి నోచుకోని కాలనీ -- సాయినగర్ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి.....**





**బాలానగర్ మార్చి 26 ( పీపుల్స్ న్యూస్)** :సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ డివిజన్ లో గల దేవాలయం--విద్యాలయం మధ్య చెత్త నిలయం చెరవీడని సమస్యలతో చరబండరాజు నగర్ కాలనీ అభివృద్ధి పేరుతో పెద్ద పెద్ద పనులు జరుగుతున్నప్పటికీ కొన్ని కాలనీల్లో మాత్రం ప్రాథమిక సదుపాయాలు ఇప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని చరబండరాజు నగర్ లో తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలు స్థానిక బస్తీ వాసులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా డివిజన్ పరిధిలోని చరబండ రాజు నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం దయానియంగా మారింది. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తూ స్థానిక సమస్యలను గాలికి వదిలేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి పరిస్థితి చరబండరాజు నగర్ కాలనీలో కనిపిస్తోంది. దేవాలయం మరియు విద్యాలయం మధ్యలో చెత్త పేరుకుపోయి చెత్త నిలయంగా మారడం స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలనీలోని దేవాలయం సమీపంలోనే ఉన్న విద్యాలయానికి ప్రతిరోజూ చిన్నారులు వచ్చిపోతుండగా, మధ్యలో పేరుకుపోయిన చెత్త వల్ల దుర్వాసన వ్యాపిస్తూ ఆరోగ్య సమస్యలకు కారణమవుతోంది. చెత్తను తరచుగా తొలగించకపోవడం, సరైన చెత్త బుట్టలు ఏర్పాటు చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ చెత్త నీటితో కలసి కాలనీలో దోమలు పెరిగే అవకాశముందని, దీని వల్ల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు చెబుతున్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలనీ అభివృద్ధి విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, వెంటనే చెత్తను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దేవాలయం, విద్యాలయం వంటి ప్రాధాన్యత గల ప్రదేశాల మధ్య చెత్త నిలయం ఉండటం సరికాదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి కాలనీకి అవసరమైన పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.. కాలనీలో సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని ఆరోపించారు. బస్తీలో స్థానిక వ్యక్తులు చెత్తతో పాటు ఇండ్ల పరిసరాల్లో చెత్తను తరలించకపోవడం వీధుల్లోనే వేయడంతో పరిసరాల్లో వేయడంతో పిల్లలు దోమలు మరియు దుర్వాసనతో అనారోగ్య పాలుకో అవుతున్నారు అలాగే పాఠశాల పరిసరాలలో అక్రమ పార్కింగ్ తో కూడా ఇబ్బంది పడుతున్నామని తెలుపుతున్నారు. పక్కనే ఉన్న కరెంటు ట్రాన్స్ ఫార్మర్ వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని పాఠశాల బస్తీ వాసులు, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బందిపాఠశాల పరిసర ప్రాంతాలలో మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానికుల ఆవేదనను పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బస్తీలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు స్థానిక బస్తీ వాసులను ఇబ్బందికరంగా మారాయి అన్నారు. కావున జీహెచ్ఎంసి సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేశారు అలాగే స్మశాన వాటిక మెయిన్ గేట్ వద్ద గత వారం నుండి మాన్ హోల్ ఓపెన్ అవడంతో దుర్వాసనతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రధానంగా చరబంరాజు కాలనీ ప్రజలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య కారణంగా ఇళ్ల గోడలు దెబ్బతింటుండగా అనేకసార్లు ప్రజా ప్రతినిధులకు విన్నవించినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ సమస్యతో ఇళ్లకు ముప్పు చరబంరాజు కాలనీలో డ్రైనేజీ లైన్లు సరిగా లేక పోవడంతో మురుగు నీరు నిల్వవుతోంది. దీంతో ఇళ్ల గోడలకు చీము, పగుళ్లు ఏర్పడి నివాస యోగ్యం కాకుండా మారుతున్నాయని బాధితులు చెబుతున్నారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా, అధికారులు పరిశీలించి వెళ్లడం తప్ప స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రానున్న వేసవిలో తాగునీటి నిల్వ కష్టాలు కాలనీలో బోర్" ఉన్నప్పటికీ, సరైన నీటి సరఫరా వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజు విడిచి రోజు నీరు సరఫరా చేస్తున్నా, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద డ్రమ్‌లు పెట్టుకునే స్థలం లేకపోవడంతో నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. చాలీచాలని ఇళ్లలో నివసిస్తున్న ప్రజలకు ఇది పెద్ద సమస్యగా మారింది. రోడ్ల నిర్మాణం --కానీ పేద వారికి నిర్లక్ష్యమా? ప్రాంతంలోని ఇతర కాలనీల్లో రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ, పేద వర్గాలు అధికంగా నివసిస్తున్న చరబంరాజు కాలనీపై మాత్రం నిర్లక్ష్యం చూపుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి అందరికీ సమానంగా అందాలనే డిమాండ్ చేస్తున్నారు.రాజు కాలనీకి బస్సు సౌకర్యం లేక ప్రజల ఇబ్బంది, రాజు కాలనీ వంటి పాత కాలనీకి బస్సు సౌకర్యం లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. ఒకప్పుడు వచ్చిన బస్సు సేవ నిలిచి పోయిందని, తరువాత సాయి నగర్ వరకు వచ్చిన సర్వీసు కూడా నిలిచిపోయిందని స్థానికులు చెబుతున్నారు. రోజురోజుకు కొత్త కాలనీలు అభివృద్ధి చెందుతున్నా, తమ కాలనీకి ఉన్న బస్సులు కూడా రాకపోవడం దురదృష్టకరమని,చరబంరాజు కాలనీ ప్రజలు తమ ప్రాంత సమస్యలను గత చరిత్రతో సహా సమగ్రంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ శవ్యవస్థ సరిచేయడం, తాగునీటి సరఫరా మెరుగు పరచడం, రాజు కాలనీకి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం స్పందించాలని ప్రజలు ఎదురు చూస్తున్నా రని, ఈ మేరకు మా సమస్యలను గుర్తించి, మా కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# బంకుల నుంచి బ్లాక్‌కు పెట్రోల్ తరలింపు..?

## సామాన్యులకు 'నో పెట్రోల్'







**కుత్బుల్లాపూర్ : మార్చి 25 (పీపుల్స్ న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెట్రోల్ కొరత వివాదాస్పద పరిస్థితులు నెలకొల్పింది. బౌరంపేట, బహుదూర్ పల్లి ప్రాంతాల్లోని కొన్ని పెట్రోల్ బంకుల యాజమాన్యాలపై వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంకుల వద్ద వందల సంఖ్యలో వాహనాలు గంటల తరబడి క్యూలలో నిలబడుతున్నప్పటికీ, "పెట్రోల్ లేదు" అంటూ పంపులు మూసివేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.ఇక ఇదే సమయంలో, కొంతమంది వ్యక్తులకు మాత్రం గోప్యంగా పెద్ద మొత్తంలో పెట్రోల్‌ను డబ్బాలకు నింపి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వందల లీటర్ల పెట్రోల్‌ను రహస్యంగా తరలిస్తున్నా రన్న వార్తలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.పెట్రోల్ కోసం ఇబ్బందులు పడుతున్న సాధారణ ప్రజలు బంకుల యాజమాన్యాల తీరుపై మండిపడుతున్నారు. "మాకు అవసరమైన ప్పుడు పెట్రోల్ లేదంటారు, కానీ కొందరికి మాత్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇస్తున్నారు" అంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల తక్షణ జోక్యం అవసరమని ప్రజలు కోరుతున్నారు. బంకుల వద్ద సరఫరా, విక్రయాలపై పర్యవేక్షణ పెంచి, బ్లాక్ మార్కెట్‌కు పెట్రోల్ మళ్లింపును అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

అధికారులు స్పందిస్తారా? ప్రజలకు న్యాయం జరుగుతుందా? అన్నది చూడాలి.

అధిక రాబడే లక్ష్యంగా బ్లాక్ మార్కెట్.

పెట్రోలను బంకులోకి వచ్చే వాహనాలకు ఫిల్లింగ్ చేస్తే వచ్చే ఆదాయం కంటే.. ప్రస్తుతం అన్న పరిస్థితులను ఆసరాగా మలుచుకుని పెట్రోల్ ను బ్లాక్ మార్కెట్ కు తరలించడం ద్వారా అధిక లాభాలు వస్తున్నాయని అత్యాశతో పెట్రోల్ బంకు యజమానులు బహిరంగంగా వేల లీటర్ల పెట్రోలు బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. గత కొంతకాలంగా పెట్రోల్ పై నెలకొన్న సందిగ్ధతలతో ప్రజలు పెద్ద ఎత్తున పెట్రోల్ కోసం బారులు తీరారు. ఇదే అదునుగా చేసుకున్న పెట్రోల్ బంక్ యజమానులు మాత్రం వీరిని వదిలేసి బ్లాక్ మార్కెట్ కు పెట్రోల్ విక్రయించడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

# గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే పరీక్షలను తరచూ చేయించుకోవాలి..?

గుండె ఆరోగ్యం కాపాడుకోవడం మొత్తం శరీర ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకు అత్యంత కీలకం. గుండె శరీరమంతా రక్తాన్ని పంపుతూ అవయవాలకు ఆక్సిజన్, పోషకాలను అందిస్తుంది. గుండె సక్రమంగా పనిచేస్తే శక్తి స్థాయిలు, మానసిక స్పష్టత, భావోద్వేగ స్థిరత్వం కూడా మెరుగ్గా ఉంటాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా గుండె సంబంధిత వ్యాధులు ప్రధాన ఆరోగ్య సమస్యగా మారాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కార్డియోవాస్క్యులర్ వ్యాధులే మరణాలకు ప్రధాన కారణం. అయితే జీవనశైలి, పర్యావరణ కారణాలను నియంత్రించడం ద్వారా వీటిని చాలా వరకు నివారించవచ్చని వైద్యులు చెబుతున్నారు. గుండె ఆరోగ్యాన్ని ముందుగానే అంచనా వేసేందుకు రెగ్యులర్ స్క్రీనింగ్స్ కీలక పాత్ర పోషిస్తాయి.ఈ పరీక్షల ద్వారా ప్రమాద సూచకాలను తొందరగా గుర్తించి, తీవ్రమైన నష్టం కలగకముందే చర్యలు తీసుకోవచ్చు. సమయానికి జాగ్రత్తలు తీసుకుంటే హార్ట్ అటాక్, స్ట్రోక్ వంటి సమస్యలను నివారించడం సాధ్యమవుతుంది.20 ఏళ్ల నుంచే పరీక్షలు మొదలు పెట్టాలి..ముఖ్యమైన సూచికలను నిరంతరం పరిశీలించడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు. గుండె సంబంధిత వ్యాధులు చాలా వరకు ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతాయి. అందుకే నిపుణులు 20 ఏళ్ల వయస్సు నుంచే ప్రాథమిక పరీక్షలు ప్రారంభించాలని సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చేయించుకోవాల్సిన పరీక్షల గురించి వైద్యులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చేయించుకోవాల్సిన పరీక్షల్లో రక్తపోటు పరీక్ష ఒకటి. ఈ పరీక్ష రక్తం ధమనుల గోడలపై చూపే ఒత్తిడిని కొలుస్తుంది. అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి గుండె వ్యాధులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. క్రమం తప్పకుండా చెక్ చేయడం ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు.బీపీ, లిపిడ్ ప్రొఫైల్, హెచ్‌బీఏ1సీ టెస్టులు.. సాధారణంగా ప్రతి వైద్య పరీక్ష సమయంలో లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి ఈ పరీక్ష చేయించుకోవాలి. విలువలు సాధారణంగా (120/80 mm Hg కంటే తక్కువ) ఉంటే సరిపోతుంది. అలాగే లిపిడ్ ప్రొఫైల్ (కొలెస్ట్రాల్) కూడా చేయించుకోవాలి. ఈ పరీక్షలో ఎల్డీఎల్ (చెడు కొలెస్ట్రాల్), హెచ్డీఎల్ (మంచి కొలెస్ట్రాల్), ట్రైగ్లిసరైడ్స్ స్థాయిలను అంచనా వేస్తారు. ఎల్డీఎల్ లేదా ట్రైగ్లిసరైడ్స్ పెరిగితే రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోయి గుండె వ్యాధులకు దారి తీస్తుంది. సంవత్సరానికి ఒకసారి ఈ పరీక్ష చేయించుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అదే విధంగా HbA1c (రక్తంలో 3 నెలల సగటు చక్కెర స్థాయిలు) పరీక్ష కూడా చేయించుకోవడం అవసరం. 2–3 నెలల సగటు బ్లడ్ షుగర్ స్థాయిని ఈ పరీక్ష తెలియ జేస్తుంది. ఇన్సులిన్ రెసిస్టెన్స్ లేదా ప్రీడయాబెటిస్ ఉన్నదో లేదో గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇవి గుండె వ్యాధులకు ముఖ్య ప్రమాద కారకాలు. సంవత్సరానికి ఒకసారి పరీక్ష చేయించడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చు.ఇవి కూడా అవసరమే..ఇక ApoB లేదా Lp(a) పరీక్ష కూడా చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచిస్తున్నారు. ఈ పరీక్షలు రక్తంలో ఉన్న ప్రత్యేక లిపోప్రోటీన్లను కొలుస్తాయి. ApoB రక్తంలో హానికర కణాల సంఖ్యను తెలియజేస్తే, Lp(a) ప్లాక్ ఏర్పడే ప్రమాదాన్ని సూచిస్తుంది. 20 లేదా 30 ఏళ్ల వయస్సులోనే ఈ పరీక్షలు చేయించుకుంటే ముందుగానే జీవనశైలి మార్పులు చేసుకోవడానికి ఉపయోగపడు తుంది. వీటతో పాటుగా బాడీ మాస్ ఇండెక్స్ నడుము కొలతను కూడా పరీక్షించుకోవాలి.బరువు, కొవ్వు స్థాయిలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి.BMI,నడుము కొలతలను క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా ఒబేసిటీకి సంబంధించిన ప్రమాదాలను అంచనా వేయ వచ్చు. ఈ విధంగా సంవత్సరానికి ఒకసారైనా ఈ పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్నవారికి ఈ పరీక్షలు సంవత్సరానికి ఒకసారి చేయించుకోవడం సరిపోతుంది. అయితే ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు లేదా ప్రత్యేక లక్షణాలు ఉన్నవారికి ఎకో, ECG, స్ట్రెస్ టెస్ట్, CAC స్కాన్ వంటి అదనపు పరీక్షలు అవసరమవ్వచ్చు.

# గురుకులాలకు ఎంపికైన అమరావతి విద్యాలయం విద్యార్థులు









**వెంకటాపూర్ (లక్ష్మీదేవి పేట)!ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 25 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టిజిసెట్ ఫలితాలు బుధవారం విడుదల కాగా అమరావతి విద్యాలయం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా 40 మందికి సీట్లు వచ్చాయి.దీంతో ప్రతి సంవత్సరం సాధిస్తున్న విధంగానే 100% ఫలితాలను సాధించిన అమరావతి విద్యాలయం విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎవరికి సాధ్యం కాని విధంగా అద్భుత ఫలితాలను సాధిస్తోంది.గత 30 సంవత్సరాల నుంచి లక్ష్మీదేవిపేట, చుట్టుప్రక్కల గ్రామాల పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిని మించి చక్కటి విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం రికార్డు స్థాయిలో గురుకుల సీట్లు సాధిస్తుండడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అమరావతి విద్యాలయంలో విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ హోదాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వీరగాని రాజయ్య తెలిపారు.

# ప్రగతి పాలన ప్రజాపాలన ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ

## శిరీష సిడిపీఓ







**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 25( పీపుల్స్ న్యూస్):**ములుగు జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు ములుగు పరిధిలో ఇంచర్ల రైతు వేదిక నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా శిరీష సిడిపిఓ అధ్యక్షతన మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ములుగు లోని అన్ని గ్రామాల సర్పంచులు ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లకు సూపర్వైజర్లకు అంగన్వాడీ టీచర్లకు పౌష్టికాహారం మిషన్ పోషణ్ 2.0 కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అదే విధంగా శిరీష సిడిపిఓ ములుగు మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే వివిధ రకాల పోషకాహారల గురించి హాజరైనటువంటి ప్రజాప్రతినిధులకు టీచర్లకు వాటి ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి డోర్ టు డోర్ సర్వే చేసి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల యొక్క నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు.పిల్లల జరిగే అభివృద్ధి మైలురాళ్ల గురించి వివరించడం జరిగింది.ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు ఇంటికి ఇచ్చే టేక్ హోమ్ రేషన్ ఫుడ్ ను సరిగ్గా వాడుతున్నారో లేరో తెలుసుకోవడానికి అంగన్వాడీ టీచర్స్ హౌస్ విజిట్స్ చేయాలని సూచించారు.99 రోజుల ప్రణాళికలో అంగన్వాడీ టీచర్స్ ఎటువంటి ప్రోగ్రాం చేసిన ప్రజాప్రతినిధుల కు తెలియజేసి వాటి గురించి వివరించాలని సూచించారు. అదేవిధంగా ములుగు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి సెంటర్లకు నూతన బిల్డింగ్స్ కొరకుభూమిని కేటాయించాలని హాజరైనటు వంటి ప్రజాప్రతినిధులను కోరారు.తెలంగాణలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పిల్లలకు 100 మిల్లీ లీటర్ల పాలు అందిస్తున్నట్లుగా చెప్పడం జరిగింది.అంగన్వాడి సెంటర్ అంటే పాలన పాలనతో కూడిన విద్య అని పిల్లల పెరుగుదల గురించి అంగన్వాడీ సెంటర్లలో ఎక్కువగా శ్రద్ధతీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లెలస్వాతి ములుగు కౌన్సిలర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ అంటే అమ్మతో సమానమని అమ్మ దగ్గర దొరికే ప్రేమ అంగన్వాడి టీచర్ దగ్గర కూడా దొరుకుతుందని వారి యొక్క ప్రాముఖ్యతను టీచర్ యొక్క విశిష్టతను ఈ సందర్భంగా కొనియాడారు.ఒకటవ వార్డు కౌన్సిలర్ పద్మ అంగన్వాడి అంటే అమ్మానాన్న తర్వాత అంగన్వాడి సెంటర్ అంగన్వాడి టీచర్ కాబట్టి పిల్లల్ని చాలా ప్రేమగా చూసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు కౌన్సిలర్ దివ్య గారు మాట్లాడుతూ పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో బోధించవలసిన మనోవికాసాత్మకమైన అంశాల ప్రముక్యతను వివరించడం జరిగింది.ప్రతి ఒక్క అంగన్వాడీ టీచర్ కూడా బాధ్యతాయుతంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించి పిల్లల యొక్క అభివృద్ధి సాధించే విధంగా పాటుపడాలని గ్రామ సర్పంచులు కొడిశెలకుంట వంచ అనిత రెడ్డి నరసింగాపూర్ నర్సింగాపూర్ మడిపల్లి రాజేశ్వరి మదనపల్లి నేత కరుణ సూచించడం జరిగింది.99 రోజులలో ప్రణాళిక లో భాగంగా జూన్ 12 వరకు అంగన్వాడీ కేంద్రాలలో రోజు వారిగా నిర్వహించవలసిన కార్యక్రమాలను వివరంగా అంగన్వాడీ టీచర్ల తోటి ప్రజా ప్రతినిధుల తోటి చర్చించడం అయినది ఈ కార్యక్రమం అనంతరం పోషకాహార మిషిన్ పోషణ్ 2.0 యొక్క విశిష్టతను తెలియజేయడానికి అంగన్వాడీ టీచర్స్ ఇంచర్ల రైతు వేదిక నుండి జంగాలపల్లి క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. కే శిరీష సిడిపిఓ ములుగు సూపర్వైజర్స్ సరస్వతి ,కమరున్నిసాబేగం,రమాదేవి , అనంతలక్ష్మి, ఓంకార్ డిసిపిఓ ,ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎ పద్మ (ఒకటవ వార్డు కౌన్సిలర్), ఎన్.స్వాతి (ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్), జి దివ్య (ఐదవ వార్డ్ కౌన్సిలర్ ) ములుగు ప్రాజెక్టు పరిధిలోని సర్పంచులు శ్రీమతి నేత కరుణ , ఎం రాజేశ్వరి వి అనిత రెడ్డి హాజరయ్యారు

# ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులపై జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.









**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 25 (పీపుల్స్ న్యూస్) :**ఎస్సీ, ఎస్టీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంభందిత కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఏ ఎస్ పి మనన్ భట్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలిసి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీ సభ్యులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు అందించిన వివరాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభ్యులు తెలిపిన సమస్యల్లో జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలు ఇక్కడే త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని సూచించారు.ఎస్సీ యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం అందించిన విధివిధానాల మేరకు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పలు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధిదారులకు ప్రాధాన్యత లభించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఏ ఎస్ పి మనన్ భట్, మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, డి పి ఓ వెంకయ్య, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జొన్న రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు,ఎంపి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# బొలిశెట్టి సత్యనారాయణకు పార్టీతో సంబంధం లేదు



**విశాఖపట్నం:** విశాఖపట్నానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నేత బొలిశెట్టి సత్యనారాయణకు సంబంధించి కీలక ప్రకటన జారీ అయ్యింది. ఇటీవల ఆయన జనసేన పార్టీలో పదవులకు రాజీనామా చేశారు.. తాను హైకోర్టులో దాఖలు చేసిన ఓ పిటిషన్ విషయంలో జనసేన పార్టీకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎలాంటి ఇబ్బంది రాకూడదనే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు సత్యనారాయణ తెలిపారు. అయితే సోషల్ మీడియాలో ఆయన పార్టీకి రాజీనామా చేసినట్లు కూడా ప్రచారం జరిగింది. వెంటనే స్పందించిన బొలిశెట్టి తాను పార్టీ పదవులకు మాత్రమే రాజీనామ చేశానని.. పార్టీలోనే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. తాజాగా బొలిశెట్టి ఎపిసోడ్‌పై జనసేన పార్టీ కూడా స్పందించింది. బొలిశెట్టి సత్యనారాయణకు జనసేన పార్టీతో ఎటువంటి అనుబంధం లేదని ప్రకటనలో తెలియజేసింది. ఆయన తన వ్యక్తిగత సిద్ధాం తాలను అనుసరించే నిమిత్తం పదవి బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయిం చుకున్నారని.. ఈ నిర్ణయాన్ని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అంగీకరించారన్నారు. బొలిశెట్టి సత్యనారాయణ చేపట్టే కార్యక్రమాలకీ పార్టీకీ సంబంధం లేదని వివరణ ఇచ్చారు. జనసేన పార్టీ అధికారికంగా ఓ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. అయితే పార్టీ ప్రకటనపై బొలిశెట్టి సోషల్ మీడియా వేదికగా మరో ప్రకటనను విడుదల చేశారు.'గౌరవనీయులైన జనసేన పార్టీ అధ్యక్షులు మరియు గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి.. పర్యావరణ పరిరక్షణ మరియు మానవ హక్కుల కోసం రాష్ట్ర మరియు దేశ స్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాలనే నా అభ్యర్థనను మన్నించి, నన్ను పార్టీ బాధ్యతల నుండి విముకు _డిని చేసినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ పరంగా దూరమైనా, సిద్ధాం తాల పరంగా మన అనుబంధం ఇలాగే కొనసా గాలని కోరుకుంటున్నాను. మనల్ని కలిపిన, మనం కలిసి పనిచేద్దాం అనుకున్న పర్యావ రణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం కోసం నేను కోరగానే నన్ను పదవి బాధ్యతల నుంచి విముక్తుడిని చేస్తూ, పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు వేయడానికి మీరు చూపిన చొరవకు కృతజ్ఞతలు. ముఖ్యంగా కొల్లేరు సరస్సు రక్షణ విషయంలో, రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ మరియు భూ నిర్వాసితుల సమస్యల విషయంలో మీరు పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్నందున మరింత చొరవ చూపి ఆ సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను' అన్నారు.'అలాగే, పర్యావరణ ప్రభావ అంచనాలు లేకుండా చిత్తడి నేలలను ఆక్రమించడం, వ్యవసాయ భూముల భూ వినియోగ మార్పిడి వంటి వాటిని నిరోధించి, ప్రకృతిని కాపాడే విషయంలో మీ వంతు బాధ్యతను మీరు చిత్తశుద్ధితో నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. వ్యక్తిగత సిద్ధాంతాలకు మరియు సామాజిక బాధ్యతకు విలువనిస్తూ నా నిర్ణయాన్ని ఆమోదించిన మీ పెద్ద మనసుకి మరొకసారి ధన్యవాదాలు' అంటూ బొలిశెట్టి సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు.

## రామ్‌చరణ్‌కు గాయం.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి, మార్చి 25:** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' సినిమా షూటింగ్ సందర్భంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఓ యాక్షన్ సీన్‌ను చిత్రీకరిస్తున్న సమయంలో చరణ్ కంటికి స్వల్ప గాయం అయింది. ఈ సంఘటనపై పెద్ది సినిమా టీం స్పందించింది. అది పెద్ద ప్రమాదం కాదని, చిన్నపాటి గాయం మాత్రమేనని వెల్లడించింది. వైద్యుల సూచన మేరకు రామ్‌చరణ్ రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటున్నారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పూర్తిగా కుదుటగా ఉందని తెలిపింది. అతి త్వరలోనే చరణ్ సినిమా షూటింగ్‌లో పాల్గొనే అవకాశముందని పేర్కొంది.గాయం నుంచి రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలి రామ్‌చరణ్ కంటికి గాయం అవటంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. 'అగ్రశ్రేణి యువ కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ సమయంలో గాయపడ్డారని తెలిసింది. రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అని పవన్ పేర్కొన్నారు.పెద్ది సినిమాపై భారీ అంచనాలు..రామ్‌చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఉప్పెన సినిమా దర్శకుడు బుచ్చిబాబు సాన ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన పాటలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది. చికిరి చికిరి పాట సోషల్ మీడియా సెన్సేషన్‌గా నిలిచింది. దాదాపు 300 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా ఏప్రిల్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. మెగా ఫ్యాన్స్ ఈ సిని మాపైనే ఆశలు పెట్టుకున్నారు. ఈ సినిమా ఇండస్ట్రీ రికార్డులు తిరగరాయాలని భావిస్తున్నారు.

## ఐకానిక్ టవర్ల నిర్మాణం పనులు వేగవంతం: మంత్రి నారాయణ



**అమరావతి, మార్చి 25:**

రాజధాని అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులంతా ఒకేచోట ఉండేలా సెక్రటేరియట్‌కు ఐకానిక్ టవర్లు డిజైన్ చేశామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. అత్యాధునిక డయాగ్రిడ్ టెక్నాలజీతో వీటి నిర్మాణం జరుగుతోందనా న్నరు. బుధవారం రాజధానిలో నిర్మిస్తున్న హెచ్‌ఓ డీ టవర్ -3 కార్నర్ నోడ్ అమర్చే పనులకు మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహి ంచి, ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో 4 నెలల పాటు ఈ పనులకు ఆటంకం కలిగిందని పేర్కొన్నారు.ఐకానిక్ భవనాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఫైనాన్స్ మోడల్ ఇచ్చారని చెప్పారు. ప్రజలు చెల్లించే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా రాజధాని అమరావతికి ఖర్చు పెట్టడం లేదని పేర్కొన్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కొంతమంది అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. ప్రస్తుతం ఈ ప్రమాద ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ పని చేస్తే.. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఐసీఎల్ ఎండీ శ్రీనివాస్‌తో పాటు ఇంజనీర్లు పాల్గొన్నారు.

# మీ నమ్మకం వృథా కాదు!



**కుప్పం(చిత్తూరు):** 'ఆ మనిషి మీద నమ్మకంతో 8 సార్లు గెలిపించి, నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేశారు. మీ నమ్మకం వృథా పోదు. మీకు ఏమి కావాలో అన్నీ చేస్తారు. గ్రామగ్రామానా అభివృద్ధి వెలుగులు పంచుతారు' అని నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం వచ్చిన ఆమె, తొలి రోజైన మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంకలదొడ్డి, సింగారపురం, మోట్లచేను, కూసూరు, పైపాళ్యంలలో మహిళలతో ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు. కుప్పంలో రూ. 2,203 కోట్ల అభివృద్ధి పనులు జరగుతున్నాయన్నారు. 'కుప్పానికి రూ. 7,121 కోట్ల పెట్టుబడితో 17 పరిశ్రమలు రాబోతున్నాయి.ఇప్పటికే అందులో రూ. 2,203 కోట్ల పెట్టుబడితో కొన్ని కార్యకలాపాలు ప్రారంభించాయి. ఈ పరిశ్రమల వల్ల 7,093 మందికి ప్రత్యక్షంగా, 15,237 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఏడాది ఓపిక పడితే మన బిడ్డలందరికీ ఉద్యోగాలు దొరుకుతాయి' అంటూ లెక్కలు చెప్పారు. గతంలో పోలిస్తే తాగునీటి సమస్యపై తనకు అందిన అర్జీలు ఇప్పుడు తక్కువగా ఉన్నాయన్నారు. కృష్ణా జలాలను కుప్పం తీసుకురావడమే దీనికి కారణమన్నారు. గత ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణంలో సీఎం చంద్రబాబు బిజీగా ఉండటంతో ఆయన తరఫున తాను మూడు నెలలకోసారి కుప్పం వచ్చి ప్రజల సాదకబాధకాలు తెలుసుకుంటున్నానన్నారు.ద్యార్థులతో ముచ్చట్లు: మంకలదొడ్డిలోని అంగన్వాడీ కేంద్రాన్ని, టి.సదుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల, పైపాళ్యంలో విలువల బడిని భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదల, పరిశ్రమ, విలువలతో కూడిన విద్య ఉన్నత స్థానాలకు చేరుస్తుందన్నారు. మోట్లచేనులో జరిగిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. 'మా గ్రామంలోని పాఠశాలకు రాకపోకలు సాగిచేందుకు బస్సు సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు. అలాగే మా ఊర్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేయాలి' అని విద్యార్థులు ఆమెను కోరారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.వారి వెనుక నేను, బ్రాహ్మణిసీఎంగా చంద్రబాబు, మంత్రిగా లోకేశ్ విజయవంతమైన నేతలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలుగుతున్నారంటే వారిని వెనుకనుంచి నడిపించే తాను, బ్రాహ్మణి కారణమని భువనేశ్వరి పేర్కొన్నారు. అలాగే ఆయా కుటుంబాలు అభివృద్ధి పథంలో పయనించాలన్నా స్త్రీ చోదక శక్తి కావాలని పిలుపునిచ్చారు. కుప్పంలో మహిళా సాధికారతకోసం చంద్రబాబు ఎన్నో అవకాశాలు సృష్టించారని గుర్తుచేశారు. అలీప్ సంస్థ ద్వారా మహిళలకు ఆసక్తి కలిగిన రంగాల్లో శిక్షణ ఇస్తున్నారని, దీనికోసం పేర్లను రిజిస్టర్ చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

## 'రాజధాని అమరావతికి చట్టబద్ధత' - 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం





**అమరావతి :** రాజధాని అమరావతికి చట్టబద్ధతతో పాటు చట్టభద్రత కలిగించే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇందు కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపించేందుకు ఈనెల 28న రాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.అమరావతిని ఏపీ రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయనుంది. శనివారం (28/3/2026) రోజున ఇందుకోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున అసెంబ్లీలో ఈ విషయంపై చర్చించి తీర్మానం చేయనున్నారు. అనంతరం ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. తదుపరి కేంద్ర కేబినెట్ ముందుకు ఈ అంశం వెళ్లే అవకాశం ఉంది. కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొందిన తరువాత, ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఏపీ రాష్ట్ర విభజన చట్టంలోని 5(2)కి సవరణ చేసేందుకు కేంద్రం కొద్దిరోజుల కిందటే చర్యలు ప్రారంభించింది. దీనికి ఇప్పటికే న్యాయశాఖ ఆమోదముద్ర లభించింది. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తర్వాత కేంద్ర మంత్రివర్గం ఆమోదించనుంది. ఆ తర్వాత పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. అక్కడ ఆమోదం తర్వాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ రాజపత్రం విడుదల చేస్తారు.అమరావతి రైతులు ఉద్యమం : విభజన తర్వాత ఏపీ రాజధానిగా అమరావతిని తెలుగుదేశం ప్రభుత్వం ఎంపిక చేసింది. 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి. నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. అమరావతిపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఇబ్బంది పెట్టారు. అసలు అమరావతి అభివృద్ధి దిశగా ఎలాంటి చర్యలు అప్పటి ప్రభుత్వం తీసుకో లేదు. దీంతో అమరావతి రైతులు ఉద్యమిం చారు. భిన్న రూపాల్లో పోరాటం చేసి అంతిమ ంగా గెలుపు సాధించారు. అమరావతికి మళ్లీ ఊపిరి : 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగులొచ్చాయి. రూ.వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు. ఆ దిశగా ప్రస్తుతం అడుగులు పడుతున్నాయి.అసలు రాష్ట్ర విభజన చట్టంలో ఏముందంటే?పార్ట్-2 కింద 5(1) : నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.పార్ట్-2 కింద 5(2) : సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది. రాజధానిగా అమరావతిని ఎలా నోటిఫై చేస్తారంటేఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన ఛ్టంలో సవరణ చేస్తారు.పార్ట్ 2-5(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు.చకచకా అమరావతి పనులు : ఇప్పటికే రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్? సహా ఎన్నో కంపెనీలు నెలకొననున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండోవిడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరించనున్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించి మెజారిటీ రైతుల అభిప్రాయాలు సేకరించగా అత్యధికులు సానుకూలంగా స్పందించారు. తొలివిడత భూసమీకరణలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు రెండో విడతలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం నాకు లేదు: వైఎస్ షర్మిల



**కడప:** వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి వెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు.విజయమ్మ లేఖ వచ్చిన తరువాత కూడా తమపై విమర్శలు కొనసాగుతుండటంతోనే మొరగడం కుక్కల నైజం అన్నానని వివరించారు. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో ప్రభుత్వాన్ని తెలిపారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు.

## తేనెటీగల దాడి గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి.



**నంద్యాల: శ్రీశైలం** డ్యామ్() వద్ద తీవ్ర విషాదం నెలకొంది. తేనెటీగల దాడి(లో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. పిల్లి వీరస్వామి(52) అనే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్.. శ్రీశైలం డ్యామ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్నారు. విధుల్లో ఉండగా వీరస్వామిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. విపరీతంగా కుడుతుండడంతో తప్పించుకునే ప్రయత్నం చేశారు కానిస్టేబుల్. దాడి నుంచి తప్పించుకునే క్రమంలో పరుగులు తీశారు. ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మృతిచెందారు. కానిస్టేబుల్ మృతి బాధిత కుటుంబం, డిపార్ట్‌మెంట్‌లో తీరని శోకాన్ని మిగిల్చింది.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో ఊరట




**అమరావతి :** డిప్యూటీ సీఎం బాధ్యతలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్‌ను సినిమాల్లో నటిం చకుండా నిలువరించాలంటూ మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈ మేరకు తీర్పు ఇచ్చారు.ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్‌ను సినిమాల్లో నటించకుండా అడ్డుకోవాలని, సినిమా, వాణిజ్య కార్యక్రమాలను ప్రమోట్ చేసుకునేందుకు ఆయన ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఈ నేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని మాజీ ఐఏఎస్ విజయ్‌కుమార్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఇటీవల జరిగిన విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది బాల వాదనలు వినిపించారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాలిలా! ఇందులో ప్రధానంగా ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తూ పవన్ సినిమాల్లో నటించడం అనైతికమని మాజీ ఐఏఎస్ విజయ్‌కుమార్ తన పిటిషన్?లో పేర్కొన్నారు. మంత్రిగా బాధ్యతలు ఉండాలని ఆయన అన్నారు. ఎతీసుకొచ్చారు. ఓవైపు సినిమాల్లో నటించడం, మరోవైపు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం పరస్పర విరుద్ధమని పిటిషన్‌లో వివరించారు. అడ్వొకేట్ జనరల (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ సాంబశివప్రతాప్ వేర్వేరు సందర్భాల్లో వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు వంటి ఉన్నత పదవుల్లో విధులను నిర్వర్తిస్తున్న వ్యక్తులు సినిమాల్లో నటించడంపై నిషేధం ఏమి లేదని హైకోర్టు తెలిపింది. మాజీ ముఖ్యమంత్రి, సినీ సీనియర్ నటుడు ఎన్టీఆర్ విషయంలో హైకోర్టు విస్తృత ధర్మాసనం ఈ విషయమై స్పష్టమైన తీర్పు ఇచ్చిందని వివరించారు. సినిమా నిర్మాత అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని హరిహర వీరమల్లు సినిమా టికెట్ ధరల పెంపునకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

# ఆసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతికి భారత్ కీలకం



**న్యూఢిల్లీ:** ఆసియాలో అధికార సమతుల్యతను కాపా డటంతో పాటు, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతిని నెలకోల్పడంలో భారత్ పాత్ర అత్యంత కీలకమని అమెరికా అభిప్రాయపడింది. భౌగోళిక రాజకీయాల్లో వస్తున్న పెను మార్పుల నేపథ్యంలో భారత్-అమెరికా రక్షణ సంబ ంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో అమెరికా రక్షణ శాఖ విధాన ఉప కార్యదర్శి సెక్రటరీ ఎల్బ్రిడ్జ్ కోల్బీ పాల్గొని ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.కొన్ని విషయాలపై విభేదాలు ఉన్నప్పటికీ ఉమ్మడి ప్రయోజనాల కోసం భారత్‌తో కలిసి పనిచేయడానికి అమెరికా కట్టుబడి ఉందని కోల్బీ స్పష్టం చేశారు. భారత్-అమెరికా వ్యూహా త్మక సంబంధాలను బలోపేతం చేయడానికి ఆయన నాలుగు అంశాల అజెండాను ప్రతిపా దించారు. ఇండో-పసిఫిక్‌పై ఏ ఒక్క శక్తి ఆధిప త్యం చెలాయించకూడదని పరోక్షంగా చైనాకు చురకలంటించారు."ఇండో-పసిఫిక్ అంతర్జాతీ య రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, భద్రతకు కేంద్ర వేదికగా భారత్ మారింది. ఆ ప్రాంతం లోని పరిణామాలు భారత, అమెరికా ప్రయోజ నాలు, దీర్ఘకాలిక శ్రేయస్సును నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయి. కొన్ని విషయాలపై విభేదా లు ఉన్నప్పటికీ, ఉమ్మడి ప్రయోజనాల కోసం భారత్‌తో కలిసి పనిచేయడానికి అమెరికా కట్టుబడి ఉంది. భారత్‌ను ఒక ఖండాంతర స్థాయి గణతంత్ర రాజ్యంగా, గర్వించదగిన వ్యూ హాత్మక సంప్రదాయం కలిగిన దేశంగా, ఇండ -పసిఫిక్ భవిష్యత్తును, విస్తృతంగా అం తర్జాతీయ పరిణామాలను లోతుగా ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే దేశంగా యూఎస్ ప్రగా ఢమైన గౌరవంతో చూస్తుంది. ప్రపం చంలోనే అతిపెద్ద గణతంత్ర రాజ్యం భారత్. అంతేకాకుండా భారత్ శక్తివంత మైన, సమర్థవం తమైన సైనిక దళాలను కలిగి ఉంది. ఇండో-పసిఫిక్‌లో శాంతి, ఆసియాలో అధికార సమతుల్యతను కాపాడడా నికి భారత్ కీలకం. "-- ఎల్బ్రిడ్జ్ కోల్బీ, అమెరికా రక్షణ శాఖ విధాన ఉప కార్యదర్శి సెక్రటరీవార్ వేళ భారత్‌లో అమెరికా అధికారి పర్యటనపశ్చిమా సియాలో ఉద్రిక్తతలు పెరగడం, ఇండో-పసిఫిక్‌లో చైనా తన సైనిక బలాన్ని పెంచుకోవడంపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అమెరికా రక్షణ శాఖ విధాన ఉప కార్యదర్శి ఎల్బ్రిడ్జ్ కోల్బీ భారత పర్యటనకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎల్బ్రిడ్జ్ కోల్బీ భారత రక్షణశాఖ సెక్రటరీ రాజేశ్ కుమార్ సింగ్‌తో కలిసి డిఫెన్స్ పాలసీ గ్రూప్ సమావేశానికి సహ-అధ్యక్షత వహించారు. ఈ క్రమంలో భారత్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.'ఇరు దేశాల బంధం శాశ్వతమైనది' భారత్, అమెరికా మధ్య బంధం చాలా లోతైనదని, అలాగే శాశ్వతమైనదని ఎల్బ్రిడ్జ్ కోల్బీ కొనియాడారు. వ్యూహాత్మక విషయాలపై సహకారంలో ఇరు దేశాల మధ్య భేదాభిప్రాయా లు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. "ఏ శక్తి కూడా ఆధిపత్యం చెలాయించలేని ఇండో-పసిఫిక్ ప్రాంతం వల్ల ఇరు దేశాలకూ ప్రయోజనమే. స్వేచ్ఛా వాణిజ్యం, జాతీయ స్వయం ప్రతిపత్తి వల్ల అమెరికా, యూఎస్ ప్రయోజనం పొందుతాయి. ఇవే రెండు దేశాల శాశ్వత వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాది. అమెరికా, భారత్ మధ్య రక్షణ సహకారం క్రమంగా విస్తరించాలి. ఇరుపక్షాల మధ్య రక్షణ సంబంధాలు ఇంతకు ముందెన్నడూ లేనంత బలంగా ఉన్నాయి. ఇరు దేశాల మధ్య రక్షణ ఊపందుకుంటోంది. ఏదేమైనా భారత్ తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, అనుకూ లమైన ప్రాంతీయ శక్తి సమతుల్యతకు దోహద పడటానికి అవసరమైన సామర్థ్యాలను కలిగి ఉంది." అని ఎల్బ్రిడ్జ్ కోల్బీ స్పష్టం చేశారు.

# పెరంబూర్ నుంచి విజయ్ పోటీ



**చెన్నై:** 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధ్యక్షుడు విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. వేళచ్చేరి, విరుగంబాక్కం, విరుదాచలం వంటి నియోజకవర్గాల్లో పోటీ చేయాలని ముందుగా ఆయన భావించినా, చివరికి పెరంబూర్ నుంచి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఆ మేరకు ఆయన సన్నాహాలు చేసుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే బుధవారం నుంచి ఆయన ఆ నియోజకవర్గంలో ప్రచారం చేయనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోనే ఉంటూ ప్రచారం చేపట్టాలని విజయ్ నిర్ణయించారు. అందుకోసం కొడుంగైయూర్ కృష్ణమూర్తి నగర్ జవహర్ వీధిలో ఓ భవనాన్ని విజయ్ కొనుగోలు చేసినట్లు సమాచారం. ఈ బంగ్లాను విజయ్ బసతో పాటు పెరంబూర్ నియోజక వర్గం ఎన్నికల కార్యాలయంగా వినియోగిం చాలని కూడా భావిస్తున్నట్లు తెలిసింది. పెరంబూర్‌లో ప్రచారంలో పాల్గొననున్న విజయ్, బుధవారం కొత్త భవనంలో పూజలు నిర్వహించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఇరాన్‌కు అమెరికా పలు కీలక ప్రతిపాదనలు.. అందులో ఏమున్నాయంటే



**అమెరికా:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత లను నిలిపి వేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకా రం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్ కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమి చ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చిం దికొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న . పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహ రించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపే ందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచే సుకుంది.కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమె రికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయ ానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముం దుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి.కీలక షరతులివే. యుద్ధాన్ని ముగించేందుకు కఠిన మైన షరతు ను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేని యం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలస ంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి.

# హర్ముజ్ సంక్షోభం వేళ కేంద్రం కీలక నిర్ణయం- గ్యాస్ పైప్‌లైన్ విస్తరణకు కొత్త ఆదేశాలు

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధి వద్ద ఏర్పడిన అంతరాయం కారణం వల్ల ప్రపంచ దేశాలు చమురు సంక్షోభాన్ని ఎదుర్కొ ంటున్నాయి. ఈ క్రమంలో దేశీయ ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి కేంద్రం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సహజ వాయువు, పెట్రోలియం ఉత్పత్తుల పంపిణీకి సంబంధించిన పైప్‌లైన్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి కొత్త ఉత్తర్వులు జారీ చేసింది.గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు, అలాగే హర్మూజ్ వద్ద ఏర్పడిన అంతరాయాల కారణంగా తీసుకున్న నిర్ణయంగా ప్రభుత్వం తెలిపింది. దేశవ్యాప్తంగా పైప్?లైన్? ప్రాజెక్టుల్లో ప్రధాన సమస్యగా ఉన్న అనుమతుల ఆలస్యం, భూసేకరణ సమస్యలను పరిష్కరించ ేందుకు కొత్త విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అనుమతుల కోసం స్థిరమైన టైమ్?లైన్, పారదర్శక, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాన్ని కూడా ఇది అందిస్తుంది. కొత్త డిస్ట్రిబ్యూషన్ ఆర్డర్ ద్వారా అన్ని అనుమతులకు ఒకే విధమైన ప్రమాణాలు, కాలపరిమితులు అమలు చేస్తారు. దీంతో సమయానికి అనుమతులు లభించేలా చర్యలు తీసుకుంటారు.అధికారుల



ఆలస్యాలకు చెక్‌అయితే నిర్ణీత కాలంలో స్పందన లేకపోతే 'డీమ్డ్ అప్రూవల్' అనే విధానాన్ని కూడా ప్రవేశపెట్టారు. నిర్ణీత గడువులో సంబంధిత అధికారి స్పందించకపోతే డీమ్డ్? అప్రూవల్ నిబంధన కింద ఆటోమేటిక్?గా ఆమోదం లభించినట్లే అవుతుంది. ఈ చర్యల వల్ల పైప్?లైన్ నిర్మాణ సంస్థలకు ఎదురవుతున్న ఆలస్యాలు, అనిశ్చితి గణనీయంగా తగ్గుతాయని అధికారులు తెలిపారు. రాష్ట్రాలు, స్థానిక సంస్థలు మధ్య ఒకే విధమైన సమగ్ర వ్యవస్థను తీసుకురావడం ద్వారా ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.గ్యాస్ మౌలిక వసతులకు పెద్ద ఊతంకొత్త ఆదేశాల వల్ల దేశవ్యాప్తంగా గ్యాస్ మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం కానుంది. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్ విస్తరణ ట్రంక్ పైప్‌లైన్‌ల నిర్మాణానికి ఊతం లభించనుంది. దీని ద్వారా లాస్ట్? మైల్ కనెక్టివిటీ మెరుగుపడి గృహాలు, పరిశ్రమలు, రవాణా రంగాలకు పైప్‌లైన్ గ్యాస్ సరఫరా మరింత సులభంగా అందుబాటులోకి రానుంది.'డిగ్ అండ్ రిస్టోర్' విధానంపైప్‌లైన్ పనుల వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు 'డిగ్ అండ్ రిస్టోర్' లేదా 'డిగ్? అండ్ పే' విధానం ప్రవేశపెట్టారు. దీని ద్వారా భూమి యజమానులకు, స్థానిక సంస్థలకు నష్టపరిహారం, పునరుద్ధరణపై స్పష్టమైన నిబంధనలు అమలు చేస్తారు. దీంతో ఆస్తి, పర్యావరణానికి కలిగే అంతరాయాలపై ప్రజల్లో ఉన్న ఆందోళనలు తగ్గే అవకాశం ఉంది.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ప్రత్యేక దృష్టిఈ కొత్త విధానం ద్వారా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరింత మెరుగుపడుతుందని కేంద్రం భావిస్తోంది. కొత్త ఆదేశం ప్రకారం అమలు ప్రక్రియను మరింత సరళీకృతం చేసి, పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు చర్యలు తీసుకోనున్నారు. అంతేకాకుండా ప్రాజెక్ట్ డెవలపర్‌లపై అధిక ఆర్థిక భారం పడకుండా బ్యాంకు గ్యారంటీ వంటి రక్షణ చర్యలను ప్రవేశపె ట్టారు.విని యోగదారులకు ప్రయోజనాలుఈ ఆదేశం ద్వారా వినియోగదారులకు వేగంగా పైప్?లైన్ గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నాయి. అలాగే, అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో గృహాలను క్రమంగా ఎల్?పీజీ నుంచి పైప్‌లైన్ గ్యాస్‌కి మార్పు చేయాలని ప్రణాళికలు రూపొందించారు. పైప్‌లైన్ కనెక్టివిటీ లేని పడకుండా ఉండేలా సరఫరాలో సౌలభ్యం కల్పించే విధానాలు కూడా ఉన్నాయి. పైప్‌లైన్ నిర్మాణానికి సంబంధించి స్థానిక సంస్థలు అనవసరంగా అనుమతులను నిరాకరించ ుండా నిరోధించే నిబంధనలు ఇందులో ఉన్నాయి. అలాగే, ప్రాజెక్టులకు సంబంధించిన వివాదాలను తగ్గించేందుకు ప్రత్యేక అధికారుల ద్వారా పారదర్శకమైన వివాద పరిష్కార వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారు.

# యూటర్న్ ఉస్తాద్ మోదీ'- మహిళ రిజర్వేషన్ల అంశంలో ప్రధాని తీరుపై కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై ఆయన తీసుకున్న తాజా నిర్ణ యాన్ని 'యూటర్న్ ఉస్తాద్' అంటూ ఎద్దేవా చేసింది. జనగణన, డిలిమిటేషన్ పూర్తి కాకుం డానే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని ప్రయత్నించడం అనేది పూర్తిగా యూటర్న్ అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అని విమర్శించారు. ప్రభుత్వ విదేశాంగ వైఫల్యాలు, ఎల్‌పీజీ, ఇంధన సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇది ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపిం చారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల స్థానాలను 50 శాతం పెంచే యోచనపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.'2023లో పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కేటాయింపుల్లో కూడా మహిళలకు మూడొంతులు రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయిం చారు. అయితే, ఈ రిజర్వేషన్లు డెలిమిటేషన్, జనగణన పూర్తి అయిన తర్వాత మాత్రమే అమల్లోకి రావాల్సి ఉంది. అయితే ఈ చట్టంపై



చర్చ జరిగినప్పుడు 2024 లోక్‌సభ ఎన్నికల నుంచే అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కానీ, డెలిమిటేషన్, జనగణన పూర్తయ్యాకే ఇది సాధ్యమని మోదీ ప్రభుత్వం అప్పట్లో స్పష్టం చేసింది. కానీ 30 నెలల తర్వాత ప్రధాని తన అభిప్రాయన్ని మార్చుకుని డెలిమిటేషన్, జనగణన పూర్తికాకు ండానే రిజర్వేషన్ అమలు చేయాలని చూసు న్నారు' అని జైరాం రమేశ్ విమర్శించారు. ఇవెపన్ ఆఫ్ మాస్ డైవర్షన్ప్రజల దృష్టి మళ్లించే చర్యల్లో ప్రధాని మోదీకి అపార అనుభవం ఉన్న వ్యక్తి అని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. గతంలో కూడా ఇదే విధంగా చేశారని అస క్షోభం నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ అమలు చేసే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ప్రస్తుతం అది మోదీ కోడ్ ఆఫ్ క్యాంపెయినింగ్‌గా మారిపోయింది ఆరోపించ ారు. ఏప్రిల్‌లో ఒక ప్రత్యేక సమావేశానికి పిలుపునివ్వడం అనేది ఎంసీసీ ఉల్లంఘనే వ్యాఖ్యానించారు. లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదకేంద్రం మరో కీలక ప్రతిపాదనపై కూడా జైరాం రమేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ సీట్లు 543 నుంచి 816కి పెంపు, అందులో 273 మహిళలకు రిజర్వేషన్ ఇలాంటి కీలక నిర్ణయాలపై సమగ్ర చర్చ అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ఏప్రిల్ 29న ముగిసిన తర్వాతే మొదట అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని అన్నారు. అప్పుడు ప్రతిపాదించనున్న సవరణలపై చర్చించవచ్చని ప్రతిపక్ష పార్టీలు మోదీ ప్రభుత్వానికి లేఖ రాశాయని చెప్పారు.కుల జనగణనపై అనుమానాలు2025 ఏప్రిల్‌లో కుల జనగణన నిర్వహిస్తామని ప్రకటించి నప్పటికీ, ప్రభుత్వం నిజంగా దానిపై కట్టుబడి ఉందా అనే సందేహాలు తలెత్తుతున్నాయని జైరాం రమేశ్ విమర్శించారు. భారత్ జోడో న్యాయ్ యాత్ర, 2024 ఎన్నికల సమయంలో ఈ డిమాండ్‌ను కాంగ్రెస్ లేవనెత్తినప్పుడు ప్రభుత్వం విమర్శించి న విషయాన్ని రమేశ్ గుర్తు చేశారు.ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాన్ని ముందుగానే వాయిదా వేసే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. అయితే, సమావేశాన్ని పూర్తిగా ముగించకుండా (ప్రోరోగ్ చేయకుండా) తర్వాత మళ్లీ కొనసాగించే అవకాశం ఉంచనున్నారు. త్వరలోనే నారి శక్తి వందన్ చట్టంలో సవరణల బిల్లు ప్రవేశపెట్టే అవకాశాలు తక్కువగా ఉన్నాయని సమాచారం. ఈ చట్టంలో మార్పులు చేయడానికి రాజ్యాంగ సవరణ బిల్లు అవసరం. అదనంగా డెలిమిటేషన్ చట్టంలో మార్పులు చేయడానికి మరో సాధారణ బిల్లు కూడా తీసుకురాను న్నారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం ఈ చట్టాలు 2029 మార్చి 31 నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. తద్వారా తదుపరి లోక్‌సభ ఎన్నికలు, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్ అమలు చేయనున్నారు.

# నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం.. గంగారామ్ ఆస్పత్రిలో కొనసాగుతున్న చికిత్స



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సోనియా గాంధీ.. ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం స్థిరంగా ఉన్నది. వైద్యుల పర్యవేక్షణ లో ఆమెకు చికిత్స కొనసాగిస్తున్నారు. ఆస్పత్రి వర్గాల ప్రకారం.. మంగళవారం రాత్రి 10.22 నిమిషాలకు ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందని, డాక్టర్ల బృందం ఆమెను నిత్యం పర్యవేక్షిస్తున్నదని చైర్మెన్ డాక్టర్ అజయ్ స్వరూప్ తెలిపారు. కడుపు, మూత్రనాళంలో ఇన్‌ఫెక్షన్ ఉండి ఉంటుందని, దాని కోసం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్లు చెప్పారు. చికిత్సలో భాగంగా ప్రస్తుతం యాంటీబయాటిక్స్ వాడుతున్నట్లు చెప్పారు. బహుశా వాతావరణం మార్పు వల్ల సోనియా గాంధీ అనారోగ్యానికి గురై ఉంటుందని కొన్ని వర్గాలు వెల్లడించాయి. అబ్జర్వేషన్ కోసం ఆమెను ఆస్పత్రిలో చేర్పించారమన్నారు. ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆమె కండీషన్ సీరియస్‌గా ఏమీలేదని డాక్టర్లు చెప్పారు.

# 16 బాంబులు పెట్టామంటూ ఢిల్లీ అసెంబ్లీకి మరోసారి బాంబు బెదిరింపు..

**ఢిల్లీ:** అసెంబ్లీకి మరోసారి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఢిల్లీ అసెంబ్లీలో 16 కిలోల ఆర్డీఎక్స్ ఐఈడీలు అమర్చామని, వాటిని మధ్యాహ్నం 01.40 గంటలకు పేల్చేస్తామని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు బుధవారం మెయిల్ వచ్చింది. ఈ విషయాన్ని పోలీసులకు, ఉన్నతాధికారులకు స్పీకర్ ఓఎస్డీ తెలిపారు. అతడి ఫిర్యాదుతో పోలీసులు, భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు.ఢిల్లీ పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, డిస్పోజబుల్ టీమ్స్ సహా భద్రతా సిబ్బంది అసెంబ్లీ ప్రాంగణం చేరుకుని గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ప్రాంగణమంతా తనిఖీలు చేశారు. ప్రతి మూలలో, మొక్కలు, చిన్న




కుండలు సహా ప్రతి చోటా వెతుకుతున్నారు. అసెంబ్లీకి వచ్చే ప్రజా ప్రతినిధులు, మీడియా, సందర్శకుల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# ట్రంప్ చర్చల వ్యాఖ్యలపై ఇరాన్ సైన్యం వ్యంగ్యాస్త్రాలు

**ఇరాన్ :** ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, యుద్ధం ముగుస్తుందంటూ అమెరికా ప్రెసి డెంట్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఎగతాళి చేస్తూ ఇరాన్ సైన్యం ప్రధాన కార్యాలయం ఖతం అల్ అంబియా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేసింది. పశ్చిమాసియా యుద్ధంలో చివరకు అమెరికన్లు, అమెరికన్లతోనే చర్చించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఇరాన్ సైన్యం అధికార ప్రతినిధి ఎద్దేవా చేశారు. అమెరికా అంతర్గత ఘర్షణలు, వైరుధ్యాలు తారస్థాయికి చేరడంతో, ఇక అమెరికన్లు తమతో తామే చర్చించుకు ంటున్నారు అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలను సంధించారు. పశ్చిమాసియా ప్రాంతంలోని అమెరికా పెట్టుబడులపై ఎలాంటి చర్చలకు తావు లేదన్నారు. మునుపటి తరహా చమురు, గ్యాస్ ధరలను అమెరికా ఇకపై చూడలేదని ఇరాన్ సైన్యం అధికార ప్రతినిధి తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ప్రాంత సుస్థిరత అనేది కేవలం ఇరాన్ సాయుధ దళాలతోనే సాధ్యమవుతుందని అమెరికా గ్రహించే దాకా ఈ సైనిక ఘర్షణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియో సందేశాన్ని బుధవారం రోజు ఫార్స్ న్యూస్ ప్రసారం చేసింది.పశ్చిమాసియాలో సుస్థిరతను సాధించే దాకా ఆగేది లేదు

"వ్యూహాత్మక శక్తి అని ట్రంప్ చెప్పుకున్న గొప్ప లు వ్యూహాత్మక ఓటమికి దారితీశాయి. అమెరికా ఎదుర్కొన్న ఈ ఓటమికి ఒప్పందం అనే ముసుగును వేసేందుకు ప్రయత్నించొద్దు. ట్రంప్ హామీల యుగం ఇక ముగిసింది. ఇప్పుడు ప్రపంచంలో రెండే పక్షాలు ఉన్నాయి. అవి నిజం, అబద్ధం. స్వేచ్ఛను, నిజాన్ని కోరు కునే వాళ్లు అమెరికా మీడియా ప్రచారం వల్ల



మోసపోతుంటారు. అమెరికా - ఇజ్రాయెల్ షరతులను ఇరాన్ ఎప్పటికీ అంగీకరించదు. సైనిక శక్తితోనే పశ్చిమాసియాలో సుస్థిరత సాధ్యమవుతుంది. దాన్ని మేం సాధించే వరకు మునుపటి పరిస్థితులు ఏర్పడవని మేం తేల్చి చెబుతున్నాం. ఇరాన్‌పై సైనిక చర్య చేయాలనే ఆలోచనను అమెరికా, తొలగిస్తేనే పశ్చిమాసియాలో సుస్థిరత ఏర్పడుతుంది. మా లాంటి వాళ్లు, మీ లాంటి వాళ్ల షరతులకు అస్సలు అంగీకరించరు. మేం యుద్ధం మొదలైన రోజు నుంచి ఇదే మాటను చెబు తున్నాం. ఇప్పుడు, ఎప్పుడూ మీ షరతులను అంగీకరించం" అని వీడియో సం దేశంలో అధికార ప్రతినిధి స్పష్టం చేశారు.

# పవర్‌ఫుల్ కషాయం మావ.. ఉదయాన్నే తాగితే ఆ సమస్యలన్నీ మటుమాయమే..




జామ చెట్టు భారతీయ సంస్కృతిలో ఒక అమృత ఫలంగా ప్రసిద్ధి చెందింది. దీనిని సంస్కృతంలో అమృత ఫలం అని కూడా పిలుస్తారు. జామ మొక్క ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కేవలం పండ్లు మాత్రమే కాకుండా, దీని ఆకులు, బెరడు, వేర్లు కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. జామను బొటానికల్‌గా సిడియం గ్వాజావా అని అంటారు. ఇది మెర్టేసి కుటుంబానికి చెందిన వృక్షం. జామ ఆకుల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలతో నిండిన సహజ ఔషధం ఎన్నో సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. ఇవి మధుమేహాన్ని నియంత్రించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, అతిసారం (డయేరియా) తగ్గించడంలో, కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..జామ -- ఆరోగ్యానికి చిరునామా అని చెప్పొచ్చుంటున్నారు. జామ చెట్లు భారతదేశంలో ముఖ్యంగా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతాయి. ఇప్పుడు.. అన్ని ప్రాంతాల్లోనూ ఏడాది పొడువునా తక్కువ ధరకే లభిస్తున్నాయి.. జామ పండ్లతోపాటు.. ఆకులను కూడా ఉపయోగించి.. ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు..ముఖ్యంగా జామ ఆకులు విరేచనాలు, దంత నొప్పులు వంటి సమస్యలకు అద్భుతమైన నివారణిగా పనిచేస్తాయి. ఆయుర్వేదం ప్రకారం, జామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోని ఇన్ఫెక్షన్లను తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. విరేచనాలను తగ్గించేందుకు ఒక పిడికెడు జామ ఆకులను 100 మిల్లీలీటర్ల నీటిలో వేసి 25 మిల్లీలీటర్ల వరకు మరిగించి కషాయం చేసుకుని తాగవచ్చు.దంత నొప్పికి కొన్ని జామ ఆకులను నమిలి, ఆ పేస్ట్‌ను నొప్పి ఉన్న పంటిపై ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లోని యాంటీ ప్లేక్ గుణాలు నోటి ఆరోగ్యానికి తోడ్పడతాయి.జామ ఆకులకి యాంటీ ప్లేక్ లక్షణాలు.. ఇది నోట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, దంతాల మీద పేరుకుపోయే ప్లేక్‌ను తగ్గిస్తుంది. దీనితో దంత నొప్పి, నోటి సంబంధిత సమస్యలు తగ్గుతాయి.జామాకుల కాషాయం.. మధుమేహంలో మంచిగా పనిచేస్తుంది. షుగర్ ను కంట్రోల్ ఉంచుతుంది. అంతేకాకుండా.. కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో పనిచేస్తుంది.ఈ అద్భుమైన జామ ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు.. దీనికోసం ఉదయాన్నే పరగడుపున ఆకుల కాషాయాన్ని తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.అయితే.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. జామాకుల కాషాయం ఉపయోగించే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

# ఇంట్లో ఈ ఐదు జంతువుల చిత్రాలు ఉంటే.. మీ జీవితంలో డబ్బుకు లోటే ఉండదు..!



వాస్తు శాస్త్రం ఇంటి నిర్మాణం, గది అమరికలు మాత్రమే కాకుండా ఇంట్లో ఏర్పడే వాస్తు దోషాలు, వాటి ప్రభావాలు, పరిష్కారాల గురించి కూడా మార్గదర్శకత్వం ఇస్తుంది. వాస్తు ప్రకారం ఇంట్లో దోషాలు ఏర్పడితే ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం, కుటుంబ కలహాలు, మానసిక ఆందోళనలు వంటి సమస్యలు తలెత్తవచ్చని చెబుతారు. అయితే సరైన మార్పులు, ప్రతీకాత్మక వస్తువులు లేదా విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా సానుకూల శక్తిని పెంచవచ్చని నమ్మకం. వాస్తు శాస్త్రం ప్రకారం కొన్ని జంతువులు, పక్షులు పవిత్రతకు, శుభానికి ప్రతీకలుగా భావించబడతాయి. వీటి ఉనికి లేదా వాటి విగ్రహాలు ఇంట్లో ఉంచడం వల్ల ప్రతికూల శక్తి తగ్గి, సానుకూల శక్తి పెరుగుతుందని విశ్వసిస్తారు. నేరుగా జంతువులను పెంచలేని పరిస్థితుల్లో, వాటి చిత్రాలు లేదా విగ్రహాలను ఉంచడం ద్వారా కూడా శుభఫలితాలు పొందవచ్చని వాస్తు సూచిస్తుంది. ఇప్పుడు అలాంటి కొన్ని జంతువుల ప్రాముఖ్యతను ం (చేపలు)ఇంట్లో అక్వేరియం లేదా చేపల చిత్రం ఉంచడం ఆర్థిక శ్రేయస్సుకు చిహ్నంగా భావిస్తారు. తరచుగా డబ్బు సమస్యలు, వ్యాపార నష్టాలు ఎదురైతే, ఇంటి ఉత్తర లేదా ఈశాన్య దిశలో అక్వేరియం ఉంచడం శుభప్రదమని చెబుతారు. ఇది ఆర్థిక నమ్మకం.ఆవుహిందూ సంప్రదాయంలో ఆవు పవిత్రమైన జంతువు. ఆవు సేవ చేసే ఇంట్లో ఎప్పుడూ ధనలాభం, శాంతి ఉంటాయని చెబుతారు. ఆవును పెంచలేని వారు ఇంట్లో ఆవు, దూడ విగ్రహాన్ని ఉంచితే అది మరింత శుభప్రదమని భావిస్తారు.గుర్రంగుర్రం శక్తి, ఉత్సాహం, విజయానికి ప్రతీక. ఇంట్లో ఎవరికైనా తరచుగా అనారోగ్యం ఉంటే, గుర్రపు బొమ్మ లేదా పరుగు తీస్తున్న గుర్రాల చిత్రం ఉంచడం ఆరోగ్యానికి, ఉత్సాహానికి అనుకూలమని వాస్తు సూచిస్తుంది.ఒంటెఒంటె సహనం, స్థిరత్వానికి చిహ్నం. జీవితంలో సమస్యలకు పరిష్కారం కనిపించకపోతే లేదా సరైన నిర్ణయం తీసుకోలేకపోతే, ఇంట్లో ఒంటె చిత్రం ఉంచడం మానసిక స్థిరత్వం, స్పష్టతను ఇస్తుందని చెబుతారు.ఏనుగుఏనుగు బలం, ఐశ్వర్యం, రక్షణకు ప్రతీక. ఇంటి ప్రవేశద్వారం వద్ద ఏనుగు విగ్రహం ఉంచడం వల్ల ఆర్థిక లాభాలు కలగడమే కాకుండా చెడు శక్తులు దూరమవుతాయని నమ్మకం. ముఖ్యంగా జంట భావిస్తారు.ఇలా వాస్తు శాస్త్రం ప్రకారం ఈ జంతువుల ప్రతీకలు ఇంట్లో ఉంచడం ద్వారా విశ్వసిస్తారు. అయితే ఇవి ఆధ్యాత్మిక విశ్వాసాలపై ఆధారపడి ఉంటాయి. మన ఇంట్లో శుభ వాతావరణం కోసం శుభ్రత, క్రమబద్ధత, ప్రేమ, సానుకూల ఆలోచనలు కూడా అంతే ముఖ్యమైనవని గుర్తుంచుకోవాలి. ఈ వార్తలోని సమాచారం జ్యోతిష్య శాస్త్రం, మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు అందించడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించదు

# గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రాబోయే ఐదేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు - కోర్సులు ఇవే



ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణ నూతన రంగాలనూ, సరికొత్త కెరియర్లను సైతం సృష్టిస్తోంది. అందులో గ్రీన్ హైడ్రోజన్(హరిత ఇంధనం) ఎనర్జీ ఒకటి. మరో ఐదేళ్లలో ఈ రంగంలో భారీ సంఖ్యంలో 6 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. కొన్ని బ్రాంచీల్లో ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ చదువు పూర్తి చేసిన అభ్యర్థులు ఇందులో రాణించగలిగే అవకాశం ఉంది.ఎలాంటి ఉద్యోగాలు : భారత దేశంలో ఇప్పటికీ కూడా హైడ్రోజన్ ఎనర్జీ రంగం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. అందువల్ల పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ)కి చాలా అద్భుతమైన అవకాశాలున్నాయి. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్‌పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోలైజర్ స్పెషలిస్ట్, ప్రాసెస్ ఇంజినీర్, బిజినెస్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టుగా స్థిరపడొచ్చు. ఉత్పత్తి పరంగా కార్యకలాపాల్లో నిర్వహణ సిబ్బంది, రవాణా ఏర్పాట్ల పర్యవేక్షణకు పెద్ద సంఖ్యలో మ్యాన్?పవర్? అవసరం పడనుంది.

ఏ కోర్సులు చేస్తే మేలు? : కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో సబ్జెక్టు పరంగా బలంగా ఉన్నవారికి వేర్వేరు డిపార్ట్?మెంట్‌లలో అవకాశం కల్పిస్తున్నారు. ప్రాథమికంగా ఈ బ్రాంచీల్లో ఇంజినీరింగ్ చేసి హైడ్రోజన్ ఎనర్జీ రంగంలోకి ప్రవేశించేందుకు అదనపు అర్హతలను కూడా కావాలనుకుంటున్న వారికి సర్టిఫికెట్, పీజీ డిప్లొమా కోర్సులు వివిధ ప్లాట్‌ఫాంలలో అందుబాటులో ఉన్నాయి.ఐఐటీ ముంబయి : హైడ్రోజన్ ఎనర్జీలో కీలకమైన ఉత్పత్తి, రవాణా, భద్రత, నిల్వ, అనే నాలుగు విభాగాలపై అవగాహన కల్పించేలా నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్‌హ్యాన్స్‌మెంట్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) ఆధ్వర్యంలో స్వయం వేదికగా ఐఐటీ ముంబయి సంస్థ ఆన్‌లైన్ కోర్సును తెచ్చింది మరికొన్ని ఐఐటీల్లోనూ ఈ తరహా కోర్సులు చేసే అవకాశం ఉంది.


ఐఐటీ చెన్నై : పెట్రోలియం ఇంజినీరింగ్ అండ్ హైడ్రోజన్ ఎనర్జీలో పీజీ డిప్లొమా కోర్సును ఐఐటీ చెన్నై అందిస్తోంది.కావాల్సిన నైపుణ్యాలు : గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంలో మంచి అవకాశాలను అందుకోవాలంటే ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ సహా కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ఏదైనా ఒకదానిలో మంచి పట్టు ఉండాలి. దీనితో పాటు సాలిడ్ ఆక్సైడ్ ఎలక్ట్రోలైజర్ సెల్ టెక్నాలజీ, ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబరెన్స్, ఆల్కలైన్ నేర్చుకోవాలి.

హైడ్రోజన్ కంప్రెషన్, నిల్వ, రవాణా,హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా ఇంధన సెల్ టెక్నాలజీపై స్కిల్స్ కావాలి.హైడ్రోజన్ ప్లాంట్లు, పైప్ లైన్లు, రీఫ్యూయలింగ్ స్టేషన్లను డిజైనింగ్ చేయగల కెపాసిటీ పెంచుకోవాలి.

హైడ్రోజన్ లీకేజీని నివారించేందుకు మెటీరియల్ సైన్సెస్‌పై అడ్వాన్స్?గా అవగాహన ఉండాలి.క్యాడ్ (సీఏడీ) వినియోగం సిమ్యులేషన్ టూల్స్, ప్రాసెస్ ఆటోమేషన్ టెక్నాలజీ నేర్చుకుని ఉండాలి.

“ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంపై దశలవారీగా మరో ఐదేళ్లలో భారీ ఎత్తున 8 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి ఏడాదికి 50 లు. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్?పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోక్షల మెట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నందున దాదాపు ఊహించని స్థాయిలో 6 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. శిలాజ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఎనర్జీకి క్రమాంగా డిమాండ్ పెరుగుతోంది. అందువల్ల ఈ రంగంలోకి ప్రవేశించే యువత భవిష్యత్తుకు ఆర్థిక మాంద్యాలు ఏ మాత్రం అడ్డురావు” - యస్.వి. సురేష్, సంపాదకులు, ఉద్యోగ సోపానం

# తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా అసలు పురాణాలు చెప్పే నిజం ఏంటి?



హిందూ సంప్రదాయంలో పూజలకు, వ్రతాలకు ఎంత గొప్ప స్థానం ఉందో తీర్థయాత్రలకు కూడా అంతే గొప్ప స్థానముంది. తీర్థయాత్రల వల్ల పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తీర్థయాత్రలు చేయాలని పురాణాలు చెబుతున్నాయి. పురాణ పురుషులెందరో తీర్థయాత్రల వలన ముక్తి పొందారని తెలుస్తోంది. ఈ సందర్భంగా తీర్థయాత్రలు ఎందుకు చేయాలి? తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా? అనే ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## తీర్థయాత్రలు ఎవరు చేయాలి?

సాధారణంగా క్షేత్ర దర్శనం అనేది వయసుమళ్లిన వాళ్లు మాత్రమే చేయాలని అనుకుంటూ ఉంటారు. నిజానికి పుణ్య తీర్థాలు వయసులో ఉండగానే దర్శించాలి. ఆ జ్ఞాపకాలు పంచే అనుభూతిని వయసుమళ్లిన తరువాత అనుభవించాలి. వయసు మళ్లిన తరువాత కావాల్సినంత సమయం ఉంటుంది కానీ శరీరం సహకరించకపోవచ్చు. ఒంట్లో సత్తువ ఉన్నప్పుడు దివ్య క్షేత్రాలు దర్శిస్తూ పుణ్యం సంపాదించుకోవాలి.

## తీర్థయాత్రలు ఆవశ్యకత

సర్వాంతర్యామి అయిన భగవంతుని వెదుక్కుంటూ అంతంత దూరాలు వెళ్లడం అవసరమా? అనుకునేవారు లేకపోలేదు. దేవుడు అడుగడుగునా వున్నాడు నిజమే కానీ పుణ్య క్షేత్రాలకు స్థల మహాత్మ్యం ఉంటుంది. దేవతలు, ఋషులు, మహా పురుషుల పాద ధూళితో ఆ ప్రదేశాలు మరింత పవిత్రమమై ఉంటాయి. అక్కడి నీరు ఎన్నో ఔషధ గుణాలు సంతరించుకుని ఉంటుంది. అందుకే పుణ్యక్షేత్రాల సందర్శనకు భారతీయ సంప్రదాయం పెద్ద పీట వేసింది.

## పురాణ పురుషులు చేసిన తీర్థయాత్రలు

వనవాసం సమయంలో పాండవులు శ్రీకృష్ణుని ఆదేశం మేరకు అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించినట్లుగా మహా భారతంలో వివరించి ఉంది. అలాగే పరశురాముడు, ఇతర పురాణ పురుషులు, మహర్షులు ఎందరో తీర్థయాత్రలు చేసి ముక్తిని పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీరాముడు కూడా రావణ సంహారం తరువాత బ్రహ్మహత్యా దోషం పోగొట్టుకోవడానికి అనేక తీర్థయాత్రలు చేసినట్లుగా తెలుస్తోంది. సాక్షాత్తు పరమశివుడే బ్రహ్మ శిరస్సు ఖండించిన పాపాన్ని పోగొట్టుకోవడానికి బ్రహ్మ కపాలం చేత ధరించి అనేక పుణ్యక్షేత్రాలు దర్శించినట్లుగా శివపురాణంలో వివరించి ఉంది. మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధానికి ముందు బలరాముడు కూడా తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా వివరించి ఉంది.

## చరిత్ర చెప్పిన సత్యం

ఇలా మన పురాణాలు, ఇతిహాసాల్లో తీర్థయాత్రలు చేస్తూ మోక్షాన్ని పొందిన వారు అనేకమంది కనిపిస్తారు. రామాయణంలో అంధులైన తన తల్లిదండ్రులను కావడిలో మోసుకుని వెళ్తూ తీర్థయాత్రలు చేయించిన శ్రవణ కుమారుని కథ మనందరికీ తెలిసిందే! అలాగే మనుచరిత్రలో సిద్ధుడు తీర్థయాత్రలు చేసి కేదారేశుని, హింగులాంబిక దేవిని దర్శించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇలా తీర్థయాత్రలతో ముక్తి పొందిన వారి గురించి మన పురాణేతిహాసాలు వివరిస్తున్నాయి.

## పుణ్యం - పురుషార్థం

ఆధ్యాత్మిక చింతన పెంచే తీర్థయాత్రలు పుణ్యపురుషార్థాల సాధనకు సోపానాలు. యాత్రల ద్వారా పుణ్యం లభిస్తుందన్న విషయం తెలిసిందే! అయితే పురుషార్థం అంటే ఏమిటి? వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానాలు, ఆ ప్రాంతాల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలుగుతుంది. అంతేకాదు తీర్థయాత్రలు చేసే సమయంలో ఇతర యాత్రికులతో కలిసిమెలిసి ఉండడం వలన సామాజిక సంబంధాలు కూడా మెరుగు పడతాయి. దీనినే పురుషార్థం అంటారు.

## పఠనం, శ్రవణం కూడా మోక్ష కారకము!

తీర్థక్షేత్రాలను దర్శించడం మాత్రమే కాదు వాటి గురించిన విశేషాలు చదవడం, ఇతరులకు ఆ వివరాలు వివరించి చెప్పడం, ఇతరుల ద్వారా క్షేత్ర మహత్యాన్ని వినడం వంటివి కూడా మోక్ష కారకలే అని శాస్త్రం చెబుతోంది.

## దర్శనీయ స్థలాలు

ఇక మన దేశంలో తీర్థయాత్రలు గా భావించే పుణ్య ప్రదేశాలు అనేకం ఉన్నాయి. అలాంటి దర్శనీయ స్థలాల్లో ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, పంచారామాలు, చార్ ధామ్, పంచభూత క్షేత్రాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరు సప్త మోక్ష ధామాలుగా ప్రసిద్ధి చెందిన అయోధ్య, మథుర, కంచి, మాయ, అవంతి, కాశీ, ద్వారకా అనే సప్త మోక్ష క్షేత్రాలను తప్పకుండా దర్శించాలని అంటారు.

## తీర్థయాత్రల్లో ఎలా మెలగాలి?

పుణ్యం కోసం చేసే తీర్థయాత్రలలో ఎలా నడుచుకోవాలో మన ధర్మశాస్త్రం చెప్పింది. తీర్థయాత్రలు చేసే సమయంలో అసూయ, ద్వేషం, అసత్యం అనే దుర్గుణాలను విడిచి పెట్టాలి. శక్తికొద్దీ దానధర్మాలు లభిస్తాయి. అదే ముక్తిమార్గం.

## శుభం భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు విషయాన్ని పాఠకులు గమనించాలి. వి పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

గురువారం, మార్చి 26, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చన్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలకిందులు




అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా–ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

# యుద్ధం ముగింపు కోసం యత్నాలు



## ఇరాన్‌కు 15 డిమాండ్ ముందు పెట్టిన ట్రంప్

## 450 కిలోల యురేనియం అప్పగింత ముఖ్యం

**వాషింగ్టన్,మార్చి25:** పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించేందుకు ఇరాన్‌తో అమెరికా ముమ్మరంగా చర్చలు జరుపుతోంది. ఇందులోభాగంగానే కాల్పుల విరమణ కోసం 15 పాయింట్లతో కూడిన ప్రణాళికను అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. అదే సమయంలో పశ్చిమాసియాకు అదనపు బలగాలను పంపించేందుకు అమెరికా సిద్ధమవుతుండటం గమనార్హం.ఈ శాంతి ప్రణాళికను పాకిస్థాన్ ప్రతినిధుల ద్వారా అమెరికా ఇరాన్ (ఎసజీని)కు పంపించినట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ న్యూయార్క్ టైమ్స్ కథనం రాసింది. ఈ సీజ్్ ÷ర్ ఎ÷–లాన్ గురించి ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే, ఈ కథనాలపై వైట్‌హౌస్ నుంచి స్పందన రాలేదు. యుద్ధం ముగింపు కోసం ఈ ప్రణాళికలో టెహ్రాన్‌కు కొన్ని షరతులు విధించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలిపివేసే ప్రయత్నంలో భాగంగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన వివరణాత్మక కాల్పుల విరమణ ప్రతిపాదనను పంపినట్లు తెలుస్తోంది. పలు అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఈ ప్రణాళికను పాకిస్థాన్‌కు చెందిన మధ్యవర్తుల ద్వారా అందించారని తెలుస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య కొత్త చర్చలకు ఆతిథ్యమిచ్చేందుకు కూడా పాకిస్థాన్ ముందుకొచ్చింది. పశ్చిమాసియా ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించిన సుమారు 50వేల మంది సిబ్బందికి తోడు మరో వెయ్యి మంది సైనికులను పంపేందుకు యూఎస్ సైన్యం సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ దౌత్యపరమైన చర్య చోటుచేసుకుంది. కాల్పుల విరమణ ప్రతిపాదనలతో పాటు 2 మెరైన్ ఎక్స్‌పెడిషనరీ యూనిట్లను కూడా పశ్చిమాసియాకు పంపుతోంది అమెరికా. ఇవి సుమారు 5వేల మంది మెరైన్‌లు సహా వేల మంది సైనికులను తీసుకువస్తాయి. మరోవైపు.. ఇరాన్‌పై తమ సైనిక ఒత్తిడిని కొనసాగించాలని అమెరికాను పట్టుబడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా చర్యలు తీవ్ర విస్మయానికి గురిచేస్తున్నాయి. ఈ రీతిలో వాషింగ్టన్ కాల్పుల విరమణ ప్రణాళికను ముందుకు తెస్తుందని ఇజ్రాయెల్ ఊహించలేదని మీడియా కథనాలు నివేదిస్తున్నాయి.యుద్ధాన్ని ముగించేందుకు కఠినమైన షరతులను విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. అందులో యురేనియం శుద్ధిని నిలిపివేయడం, హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తిరిగి తెరవడం సహా అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించిన యుద్ధ లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా కీలక చర్యలున్నాయి.ఇరాన్ తన ప్రస్తుత అణు సామర్థ్యాలను విచ్ఛిన్నం చేయయడం. ఇరాన్ ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోమని హామీ ఇవ్వడం. ఇరాన్ భూభాగంలో యురేనియం సుసంపన్నం చేయడానికి అనుమతించక పోవడం.సుమారు 450 కిలోల యురేనియం నిల్వలో 60 శాతాన్ని అంతర్జాతీయ అణుశక్తి సంస్థకు అప్పగించడం. నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు కేంద్రాలను కూల్చివేయడం.ఇరాన్ వ్యాప్తంగా ఐఏఈఏకు పూర్తి పారదర్శకత కల్పించడం.ఇరాన్ తన ప్రాంతీయ మధ్యవర్తిత్వ కార్యకలాపాలను నిలిపివేయడం.మిత్రపక్ష మిలీషియాలకు మద్దతును నిలిపివేయడం. హోర్ముజ్ జలసంధిని ప్రపంచవ్యాప్త రవాణాకు తెరిచి ఉంచడం.ఇరాన్ క్షిపణి పరిధిని, పరిమాణాలను పరిమితం చేయడం.భవిష్యత్తులో క్షిపణి వినియోగం కచ్చితంగా ఆత్మరక్షణకు మాత్రమే వినియోగించడం. పైన పేర్కొన్న పలు కీలక ప్రతిపాదనలతో కూడిన కాల్పుల విరమణ ప్రణాళికను ఇరాన్‌కు అమెరికా పంపినట్టు సమాచారం.

# పశ్చిమాసియాలో తగ్గని ఉద్రిక్తతలు



## కువైట్ విమానాశ్రయంపై ఇరాన్ దాడి

**టెహ్రాన్,మార్చి25:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు రోజు రోజుకీ భీకర స్థాయికి చేరుకుంటున్నాయి. యుద్ధం మొదలైనప్పటికి నుంచి గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. తాజాగా కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యంగా డ్రోన్ దాడికి పాల్పడింది. డ్రోన్ ఓ ఆయిల్ ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. బుధవారం తెల్లవారుజామున ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్లు కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా దాడులకు దిగాయి. అందులో ఒక డ్రోన్ విమానాశ్రయ పరిసరాల్లోకి దూసుకువచ్చి అక్కడే ఉన్న ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం దాటికి ట్యాంకర్ పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. విమానాశ్రమం పరిసర ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ డ్రోన్లతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. తాజా దాడి కువైట్ భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసింది. ఈ ఘటనపై కువైట్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంటలు అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇరాన్ నుంచి వచ్చిన పలు డ్రోన్లు, క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగలేదని, కేవలం ఆస్తి నష్టం జరిగిందని కువైట్ సివిల్ ఏవియేషన్ అథారిటీ ధ్రువీకరించింది.

# ట్రంప్ మరో కీలక నిర్ణయం

## ఇరాన్ భూభాగానికి సమీపంలో దళాల మొహరింపు

## అందబాటులో 2000 మంది ఎలైట్ బలగాలు



**వాషింగ్టన్,మార్చి25:** ఇరాన్‌తో శాంతి చర్చలు జరుగుతున్నట్లు చెప్పిన ట్రంప్.. మరో కీలక ఆదేశం ఇచ్చారు. ఇరాన్ భూభాగానికి సమీపంలో రెండు వేల మంది పారాట్రూపర్లను మోహరించారు. ఏ క్షణమైన వాళ్లు దాడికి పాల్పడే అవకాశాలు ఉన్నాయి. భూతల దాడులు చేస్తే తిప్పికొడుతామని ఇరాన్ చెబుతున్న నేపథ్యంలో.. పెంటగాన్ అధికారులు కొత్త ఆదేశాలు జారీ చేశారు. అమెరికన్ ఆర్మీలోని 82వ ఎయిర్‌బార్న్ డివిజన్‌కు చెందిన సుమారు 2000 మంది ఎలైట్ బలగాలు అందబాటులో ఉండనున్నాయి.ఇరాన్ భూభాగానికి అతిసమీపంగా ఆ దళాలు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్ కథనాలు రాశాయి. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల లోపే విమానాశ్ర యాలను, ఎంబసీలను సీజ్ చేసే సత్తా ఈ దళానికి ఉంటుంది. వీలైనంత మందిని తరలించగలరు కూడా. ఈ వారం చివరలో మరో 2500 మెరైన్లు కూడా గ్రౌండ్ ఆపరేషన్ కోసం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఖర్గ్ దీవిలో ఉన్న ప్రధాన ఆయిల్ ఎగుమతి కేంద్రాన్ని సీజ్ చేయాలన్న ఉద్దేశంతో అమెరికా ఉన్నట్లు భావిస్తున్నారు. దీని కోసమే పారాట్రూపర్లు రెఢీ అవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌కు సమీపంగా వస్తే అమెరికా సైనికులను ఎలా ఎదుర్కోవాలో తమ దళాలకు తెలుసు అని ఇటీవల ఇరాన్ సీనియర్ మిలిటరీ అడ్వైజర్ అలీ అక్బర్ అహ్మదిన్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.ఎయిర్‌బార్న్ డివిజన్ బేస్ నార్త్ కరోలినాలో ఉన్నది. ఆదేశాలు ఇచ్చిన 18 గంటల్లోనే ఈ ప్రాంతం నుంచి టా÷–గ్గ÷ట్‌కు ఈ దళం వెళ్లగలదు. ఇమ్మిడియేట్ రెస్పాన్స్ ఫోర్స్(ఐఆర్ఎఫ్) అని కూడా ఈ దళాన్ని పిలుస్తారు. 2021లో ఈ దళం ఆఫ్ఘనిస్తాన్ ఆపరేషన్‌లో పాల్గొన్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా ప్రభుత్వం తమ ఆపరేషన్స్ నిలిపివేసిన సమయంలో.. హమిద్ ఖర్జాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఈ దళం వెళ్లింది.ఎయిర్‌బార్న్ డివిజన్‌లో మొత్తం మూడు కంబాట్ బృందాలు ఉంటాయి. ఒక్కొక్క బృందంలో సుమారు 4 వేల మంది సైనికులు ఉంటారు. ఏవియేషన్ బ్రిగేడ్‌లో అటాక్, ట్రాన్స్‌పోర్ట్, కార్గో హెలికాప్టర్లు ఉంటాయి. ఓ ఆర్టిల్లరీ యూనిట్, లాజిస్టిక్స్ బ్రిగేడ్ కూడా ఉంటాయి. 82వ ఇన్‌ఫాంట్రీ డివిజన్‌ను మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఏర్పాటు చేశారు. కానీ యుద్ధం ముగిసిన తర్వాత డిమొబిలైజ్ చేశారు. అయితే మళ్లీ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఈ సైనిక బృందాన్ని తీసుకొచ్చారు. 1942లో అమెరికన్ ఆర్మీకి చెందిన ఫస్ట్ ఎయిర్‌బార్న్ డివిజన్‌గా రూపాంతరం చెందింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత 82వ ఎయిర్‌బార్న్ దళం పలు యుద్ధాల్లో పాల్గొన్నది. వియత్నాం, గ్రెనడా, పనామా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియాలో ఐసిస్ ఆపరేషన్స్‌లో ఈ దళం విధులు నిర్వర్తించింది.

# కూతురు

బాల్యంలో చలాకీ చిన్నారి ..
అమ్మ నీడలో స్వేచ్ఛగా నవ్వుతుంది
ఇంట్లో తన మాటే నెగ్గుతుంది
అమ్మ ఒడిని పట్టి శాసిస్తుంది
నాన్నకు ప్రేమను పంచుతుంది
చదువుతూ ఆడి పాడుతుంది
ఇంట్లో తిరిగే మహాలక్ష్మీ అవుతుంది
అందరి నోట్లో నాలుకగా మారుతుంది
చెట్టు పుట్ట గట్లల్లో ఎగురుతుంది
అమాయకంగా అందరితో కలుస్తుంది !

పెళ్లీడు రాగానే కాళ్లకు సంకెళ్లు
ఇంటి కంచెలే తన ప్రపంచం
నవ్వులు, స్వేచ్ఛలు అంతరించే..
అమ్మనాన్న ఆంక్షల హద్దులు
తల వంచి మూడు ముళ్లు పడితే..
కన్న ఇళ్లు పరాయిదై పోతుంది
మరుక్షణం అత్తగారిల్లే సర్వస్వం
మెట్టినింటి గడప అవుతుంది
భర్త కనుసన్నల్లో తిరుగుతుంది
వంటింటి కుందేలు అవుతుంది

సంసార సాగర అలల్లో చిక్కిపోతుంది !
పేగు బంధం తెంచుకొని..
పునర్జన్మతో పిల్లల్ని కని తల్లిగా..
మరో అద్వితీయ పాత్ర ధరిస్తుంది
పిల్లలే సర్వస్వంగా ఊపిరి పీల్చుతుంది
బిడ్డ నవ్వుల్లో బాధల్ని మరిచి పోతుంది
తానే అమ్మగా తన ఒడిని పరుస్తుంది
అమృత పంచే కామధేనువు అవుతుంది
ఆకలిని మరిచి బిడ్డ కడుపు నింపుతుంది
సంతాన వృద్ధికి కడదాక శ్రమిస్తుంది !

రెక్కలొచ్చి ఎగిరిన బిడ్డల్ని చూసి..
అనాథై ఆనందభాష్పాలు కార్చుతుంది
నిండు ముత్తైదువగా పోవాలని..
ఆకాశమంత ఆశ పడుతుంది
వృద్ధాప్యంలో భర్త చాటు...
మరో బిడ్డగా మారి పోతుంది
చిన్నారి, కోడలు, అమ్మగా..
త్రిపాత్రాభినయం చేసి మెప్పిస్తుంది !

మధుపాలీ

# రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకుంటాం

**రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి**



**కరీంనగర్ మార్చి 25:** అగ్రవర్ణ విద్యార్థులను వేదింపులకు గురి చేసి, మానసికంగా కుంగతీయలని విద్య సంస్థలలో రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకొని తీరుతామని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. రోహిత్ వేముల చట్టం తీసుకువచ్చి అగ్రవర్ణ విద్యార్థులను తెలంగాణ రాష్ట్రంలో చదవకుండా చెయ్యాలనేది ఒక కుట్రపూర్తంగా ప్రభుత్వం ఆడుతున్న నాటకం అని సంధి తిరుపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే తరగతి గదిలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి విద్యార్థులు ఇప్పటివరకు చదువుకోవడం జరిగింది, కానీ రోహిత్ వేముల చట్టం వచ్చిన తర్వాత అగ్రవర్ణ విద్యార్థులు క్లాస్ రూమ్ లో ఒకే బెంచ్ లో కూర్చోవాలన్నా భయభ్రాంతులకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ చట్టం ఎక్కువగా అగ్రవర్ణ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టి అగ్రవర్ణ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రభావం చూపుతుంది. రోహిత్ వేముల చట్టం ద్వారా అగ్రవర్ణం విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేసి లేనిపోని కేసుల్లో ఇరికించి చదవకుండా చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని ఆయన అన్నారు. ముఖ్యంగా అగ్రవర్ణ అమ్మాయిలను టార్గెట్ గా చేసి వారికి నచ్చినట్టుగా ప్రవర్తించి బ్లాక్ మెయిల్ ద్వారా లొంగదీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ చట్టం ప్రభుత్వం అగ్రవర్ణాలపై ఒక పథకం ప్రకారం కుట్రలు పన్నుతుంది అగ్రవర్ణ ప్రజలను బతకకుండా చేస్తుందని అన్నారు. తాజాగా ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు విధి విధానాలను రూపకల్పన క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. రెడ్డి సామాజిక వర్గం అనుకున్నది ఒక్కటి అయ్యింది ఒక్కటి, కక్షగట్టి రెడ్డి సామాజిక వర్గాన్ని అనగదొక్కడం జరుగుతుంది. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఈ ప్రభుత్వాన్ని వాళ్ళు తీసుకునే నిర్ణయాలను చట్టాల ద్వారానే ఎదుర్కొంటాం అని సంధి తిరుపతి రెడ్డి అన్నారు.

# 61వ డివిజన్లో అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన



**కరీంనగర్ మార్చి 25:** నగరంలోని 61వ డివిజన్ కాశ్మీర్ గడ్డ సంతోష్ నగర్ సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మహిళ అన్నప్రాసన కార్యక్రమానికి 61వ డివిజన్ కార్పొరేటర్ ఆతిఫ్ ఆతిన ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన గావించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆతిన మాట్లాడుతూ డివిజన్లోని గర్భిణీలు బాలింతలు ప్రభుత్వం ద్వారా వచ్చే పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. తల్లిపాలు శ్రేయస్కరమని పుట్టిన చిన్నారికి ముర్రుపాలు పట్టించాలన్నారు. డివిజన్లోని పలువురు తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త హసీనా సుల్తానా, ఆర్పి అస్త్ర, ఏఎన్ఎం సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# రావికింపాడులో నూతన సీసీ రోడ్లు ప్రారంభం.





**ఏలూరు జిల్లా :** 32 లక్షల రూపాయలతో నిర్మించిన-నూతన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ కామవరపుకోట మండలం రావికింపాడు గ్రామంలో సీసీ రోడ్ల సిసి రోడ్లు తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చింతల పూడి ఎమ్మెలే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. బుధవారం నాడు రావికింపాడు గ్రామంలో పలు వార్డులో రూ. 32 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ, చింతలపూడి నియోజకవర్గంలో అన్ని పరిసర గ్రామాల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో నాణ్యమైన రహదారులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ నూతన సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో ప్రజలకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు పాదాచారులు, వాహనదారులకు సురక్షితమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తమ గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కూటమి ప్రభుత్వానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మూర్ఛ వ్యాధి - అనుభవ కథలను ఆచరణలో పెట్టడం

**(మార్చి 26న "అంతర్జాతీయ మూర్ఛ లేదా పర్పుల్ దినోత్సవం" సందర్భంగా)**

మూర్ఛ వ్యాధి పట్ల మానవాళికి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరంమార్చి 26వ తేదీని "పర్పుల్ డే" లేదా "అంతర్జాతీయ మూర్ఛ దినోత్సవం"గా పాటిస్తారు. ఈ సంవత్సరం పర్పుల్ డే-2026 యొక్క ఇతివృత్తం "అనుభవ కథలను కార్యాచరణగా మార్చడం". ఇది మూర్ఛ వ్యాధిగ్రస్తులు ఈ ఆరోగ్య సమస్యను ఎదుర్కోవడానికి, దాని నుండి కోలుకోవడానికి అవసరమైన మద్దతు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మూర్ఛ అనేది మెదడును ప్రభావితం చేసే ఒక నాడీ సంబంధిత వ్యాధి, ఇది ఫిట్స్‌కు కారణమవుతుంది. ప్రపంచంలో అత్యంత సాధారణ దీర్ఘకాలిక వ్యాధులలో మూర్ఛ ఒకటి, ఇది అన్ని వయసుల, జాతులు, లింగాల ప్రజలను ప్రభావితం చేస్తుంది. మూర్ఛపై ప్రజల అవగాహనను పెంచడం, దానితో ముడిపడి ఉన్న కళంకాన్ని తగ్గించడం మరియు ఈ వ్యాధితో జీవిస్తున్న వారికి మద్దతు ఇవ్వడం పర్పుల్ డే యొక్క లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్ల కంటే ఎక్కువ మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు, అయినప్పటికీ చాలా మంది సరైన చికిత్స మరియు మద్దతు పొందడానికి ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు.

మూర్ఛ వ్యాధి ఓ ప్రజారోగ్య సమస్య :

అవగాహన వ్యాప్తికి సహాయపడటానికి, పర్పుల్ డే రోజున ప్రజలను ఊదా రంగు దుస్తులు ధరించమని, కార్యక్రమాలను నిర్వహించమని, మూర్ఛ వ్యాధి గురించి సమాచారాన్ని పంచుకోమని ప్రోత్సహిస్తారు. ఈ రుగ్మత ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తోంది, అందువల్ల ఈ ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి ప్రపంచవ్యాప్త చర్యలు అవసరం. మెదడులోని సాధారణ విద్యుత్ కార్యకలాపాలకు అంతరాయం కలిగినప్పుడు మూర్ఛలు వస్తాయి, దీనివల్ల స్పృహ కోల్పోవడం, కండరాల నొప్పులు లేదా వణుకు సంభవిస్తాయి. చాలా మందికి మూర్ఛ అనేది జీవితాంతం ఉండే పరిస్థితి అయినప్పటికీ, సరైన చికిత్సతో దీనిని నియంత్రించవచ్చు. ఈ చికిత్సలో మందులు, జీవనశైలి మార్పులు, కొన్నిసార్లు శస్త్రచికిత్స కూడా ఉంటాయి. దురదృష్టవశాత్తు, వైద్య చికిత్సలో పురోగతి సాధించినప్పటికీ, మూర్ఛ వ్యాధిపై ఒక అపవాదు కొనసాగుతోంది, చాలా మందికి ఈ పరిస్థితి గురించి పూర్తిగా తెలియదు. అందువల్ల, అవగాహన పెంచడానికి,అపోహలను తొలగించడానికి, ఆ దురదృష్టవంతుల కు మద్దతు ఇవ్వడానికి పర్పుల్ డే చాలా కీలకమైనది.

మూర్ఛ వ్యాధి – చేయవలసినవి మరియు చేయకూడనివి:

పర్పుల్ డే యొక్క ప్రధాన లక్ష్యం అవగాహన కల్పించడం, మూర్ఛ వ్యాధికి సంబంధించిన అపోహలను తొలగించడం, పరిశోధన పురోగతిపై అవగాహన కల్పించడం, ఊదా రంగు దుస్తులు ధరించడం ద్వారా బాధితులకు మద్దతు ఇవ్వడం, పరిశోధనా కేంద్రాలకు విరాళాలు ఇవ్వడం, ఇతరులందరికీ అవగాహన కల్పించడం, సోషల్ మీడియా ప్రచారాల ద్వారా అవగాహన కల్పించడం. మూర్ఛ రోగులకు మద్దతు ఇచ్చేవారికి సూచించే సలహాలు: ప్రశాంతంగా ఉండండి, ఆ వ్యక్తిని సురక్షితంగా ఉంచండి, వారిని సున్నితంగా పట్టుకోండి, వారి తలకు దిండు పెట్టండి, వారి నోటిలో ఏమీ పెట్టవద్దు, వారిని గట్టిగా పట్టుకోవద్దు మరియు వారిని బలవంతంగా నిద్రలేపవద్దు. అవగాహన కల్పించడం, ఇతరులకు విద్యను అందించడం, మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న వారికి మద్దతు ఇవ్వడం ద్వారా, మనం మరింత సమ్మిళితమైన, అవగాహనతో కూడిన ప్రపంచాన్ని నిర్మించగలము.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
ప్రిన్సిపాల్ & అసోసియేట్ ప్రొఫెసర్ (రిటైర్డ్)

# మధుమేహానికి ఆజ్యం పోస్తున్న ఫాస్ట్-ఫుడ్ రుచులు

**(తాజాగా విడుదలైన "ఐసిఎంఆర్ - ఎఫ్ఏడిఐఎస్ నివేదిక" ఆధారంగా)**

తెలంగాణ పట్టణ ప్రజలు, ముఖ్యంగా హైదరాబాద్ మహానగర ప్రజల ఆహార అలవాట్లు గణనీయంగా మారడంతో టైప్-2 డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయని తాజాగా ఐసిఎంఆర్ విడుదల చేసిన "ఫాస్ట్-ఫుడ్ అట్రిబ్యూటెడ్ డయాబెటిస్ ఇండెక్స్ స్టడీ (ఎఫ్ఏడిఐఎస్)" అనబడే నివేదిక స్పష్టం చేస్తున్నది. పారిశ్రామిక ఫాస్ట్-ఫుడ్, ప్రాసెస్డ్ అండ్ ప్యాకేజ్డ్ ఫుడ్, జంక్ ఫుడ్ రుచులకు అలవాటు పడిన ప్రజలు రానున్న "నిశ్శబ్ద ప్రజారోగ్య సంక్షోభాని"కి గురి కానున్నట్లు ఈ నివేదిక హెచ్చరిస్తున్నది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ అధ్యయనంలో "ఐసిఎంఆర్-ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్"తో కలిసి "మాయో క్లినిక్", "యూఎస్", "యూనివర్సిటీ ఆఫ్ అలబామా-యూఎస్"లు కలిసి సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలో పలు ప్రజారోగ్య సమస్యలకు దారి తీస్తున్నట్లు కెలుస్తున్నది.

డయాబెటిస్ క్యాపిటల్ ఆఫ్ వరల్డ్ – భారత్:

భారత దేశంలో ప్రధానంగా దక్షిణ భారత తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల్లోకి ప్రజలు ఆరోగ్యకర సాంప్రదాయ ఆహారం నుంచి పోషక విలువలు ఏమీ లేని ఫాస్ట్ - ఫూడ్ ఆహార రుచుల వైపు ఆకర్షితులు అవుతున్నారని అధ్యయనం వివరిస్తున్నది. తెలంగాణ పట్టణ ప్రజలు దాదాపు 3.8 శాతం వరకు టైప్-2 మధుమేహం బారిన పడినట్లు తెలుస్తున్నది. ఈ కేసుల సంఖ్య రోజురోజుకు క్రమంగా పెరగడం ఒక ప్రమాద హెచ్చరికగా భావించాలని నివేదిక హెచ్చరిస్తున్నది. ప్రపంచ దేశాల్లో 'డయాబెటిస్ కేంద్రంగా భారత్' నిలుస్తున్నారు పలు నివేదికలు స్పష్టం చేసాయి. రెడీ-టు-ఈట్, రెడీ-టు-హీట్ మీల్స్, స్నాక్స్, కూల్ డ్రింక్స్ లాంటి ఫాస్ట్-ఫుడ్స్‌లో అధిక షుగర్స్, ప్రమాదకర కొవ్వులు, ఉప్పు ఉండడంతో డయాబెటిస్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి.

తెలంగాణ పట్టణ ప్రజలకు హెచ్చరిక:

తెలంగాణ ప్రజలు దాదాపు 28 - 34 శాతం నెలసరి ఆదాయాన్ని ఫాస్ట్-ఫుడ్ రుచులకు వెచిస్తున్నట్లు తేలింది. దక్షిణ భారత తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ప్రజలు తమ ఆదాయం నుంచి నెలకు తలసరి రూ: 1,000/- నుంచి 1,450/- వరకు ఫాస్ట్-ఫుడ్ (పారిశ్రామిక ప్రాసెస్డ్ అండ్ అల్ట్రా ప్రాసెస్డ్-ఫుడ్, ప్యాకేజ్డ్, జంక్, కార్బొనేడెడ్ కూల్ డ్రింక్స్) కొనుగోళ్లకు వినియోగిస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలు 'అధిక బరువు' లేదా 'ఒబేసిటీ (స్థూలకాయం)' బారిన అధికంగా పడుతున్నట్లు గమనించారు. తెలంగాణ ప్రజల్లో ఫాస్ట్-ఫుడ్ కల్చర్, పోషకాహార అలవాట్ల పట్ల అవగాహన కల్పించడంతో పాటు పట్టణ ఆహార పాలసీ సంస్కరణలు తీసుకురావలసిన అగత్యం ఏర్పడినట్లు నివేదిక సూచిస్తున్నది. ఉత్తర భారతంతో పోల్చితే దక్షిణ భారతం తలసరి ఆదాయాలు పెరిగిన కారణంగా ఫాస్ట-ఫుడ్ రుచులకు బానిసలుగా మారుతున్నట్లు పేర్కొనబడింది. తెలంగాణ ప్రజలు సంపాదించే ప్రతి మూడు రూపాయల్లో ఒక రూపాయి ఫాస్ట్-ఫుడ్‌కు ఖర్చు చేస్తుండడం విచారకరం.

పట్టణ ప్రజలకు హెచ్చరిక :

పట్టణ ప్రజల్లో ఫాస్ట్-ఫుడ్ కల్చర్ పెరగడంతో అధిక బరువు, జీవనశైలి సంబంధ రుగ్మతలు మధుమేహం పెరగడానికి దారి తీస్తున్నాయని తెలుసుకోవాలి. కేరళలో అత్యధికంగా 4 శాతం, తెలంగాణలో 3.8 శాతం ప్రజలు మధుమేహ వలయంసడలో చిక్కినట్లు తెలుస్తున్నది. ఫాస్ట్-ఫుడ్ దురలవాట్లుతో మధుమేహ కేసులు పెరగడానికి ప్రత్యక్ష సంబంధం ఉన్నట్లు తేలింది. నేటి డిజిటల్ ఏఐ యుగపు మనిషి జీవనశైలి సమూలంగా మారడంతో పాటు పోషకాహారం నుంచి జీరో పోషక విలువలు ఉన్న ఫాస్ట-ఫుడ్ ఆహారం వైపు ఆకర్షితులు కావడం వల్ల మధుమేహ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. మధుమేహం బారిన పడిన వారిలో అలసట, మూత్ర సంబంధ సమస్యలు, అధిక దప్పిక, పిండ్లు మానకపోవడం, గుండె జబ్బులు, కంటి జబ్బులు, నరాల సంబంధ సమస్యలు, కాళ్లకు పుండ్లు మానకపోవడంతో ఆ భాగాలను తొలగించడం, చర్మ సమస్యలు, లైంగిక సమస్యలు, వినికిడిలోపం, చిత్త వైకల్యం (డెమెన్షియా) లాంటి ప్రమాదకర అనారోగ్యాలు వస్తాయని మనకు తెలుసు.

అమ్మ చేతి వంటలో పోషక విలువలు మిన్నయని, రుచిలో అమృతం కన్న తియ్యగా ఉంటాయని తెలుసుకోవాలి. పోషకాహారమే ఆరోగ్య ప్రదాత అని, బజారు చిరుతిండ్లు ఆసుపత్రులకు చేర్చుతాయని తెలుసుకొని మంచి పోషకాహార అలవాట్ల వైపు మారాలని కోరుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# మధ్యాహ్న భోజన పథకం భోజనాలు విద్యార్థులు సంతృప్తికరంగా భుజించాలి

**నాణ్యత విషయంలో ఒక చిన్న లోటు ఉన్నను చర్యలు తీసుకుంటాము.**
**విద్యార్థిని,విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి కొలుసు పార్థసారథి.**

**ఏలూరు జిల్లా :** ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలం1 మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విద్యార్థిని, విద్యార్థులతో కలిసిభోజనం చేశారు. భోజనం తింటూ విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠాలు ఏలా చెప్తున్నారు, భోజనం ఏలా ఉంటుందని, తదితర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పాఠశాలలో అమలు అవుతున్న



మధ్యాహ్న భోజన పథకాన్ని అకస్మికంగా తనిఖీలు చేశామని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించామని, విద్యార్థులు సంతృప్తి చెందారని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్న భోజన నాణ్యతను ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగ్గా పరిశీలించాలని ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. భోజన నాణ్యతలో ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గత ఐదేళ్లలో చేయలేని ఉపాధ్యాయులు భర్తీని కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే పూర్తి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధిపాము శారద, విద్యా కమిటీ చైర్మన్ కంచిర్ల అంజయ్య, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, తదితరులు

## తెలుగు రాష్ట్రాల తో పాటు దేశం మొత్తం మీద అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు 50% పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు, అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వినర్, జాతీయ సీనియర్ దళిత నేత డా.పాలిమేర హరికృష్ణ చెప్పారు. బుధవారం ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా పాయింట్లో జరిగిన విలేకర్ల సమావేశం లో హరికృష్ణ మాట్లాడుతూ....

**ఏలూరు, మార్చి 25.** ఎ.పి. పునర్విభజన ప్రకారం, మరియు 2011 జనాభా లెక్కల ఆధారంగా సీట్లు పెరగనున్నట్లు చెప్పారు. ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య పార్లమెంటు సీట్లు, అసెంబ్లీ సీట్లు పెంపు ప్రక్రియలో తేడా భావన లేకుండా ఉండేందుకు, దేశ వ్యాప్తంగా వున్న పార్లమెంటు, అసెంబ్లీ సీట్ల సంఖ్యలలో 50% సీట్లు పెంచేందుకు యోచన చేసిన, చేస్తున్న కూటమి ప్రభుత్వానికి హరికృష్ణ అభినందనలు తెలియచేసారు. తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ సీట్లు పెంపు, దేశంలో పార్లమెంటు సీట్లు పెంపు ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందన్నారు. పునర్విభజన బిల్లు విషయమై,దేశంలో తెలుగు రాష్ట్రాలలో వున్న అన్ని రాజకీయ పార్టీలు కూటమి ప్రభుత్వ నిర్ణయానికి సంపూర్ణ సంఘీభావం, మద్దతు ప్రకటించి ఈ ప్రక్రియను ప్రారంభింప చేసి, పూర్తి చేయించాలని హరికృష్ణ ఆయా రాజకీయ పార్టీలకు పత్రికా ముఖంగా రెండు చేతులు జోడించి నమస్కరించి, విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా సమర్థిస్తున్నట్లు హరి కృష్ణ చెప్పారు, ఇంకా ఏమన్నారు అంటే ........33% మహిళా సోదరీమణులు పార్లమెంటు ప్రవేశంతో,, పురుష నాయకుల సంఖ్య తగ్గుతుందని, కొంత మంది మదిలో ఉండొచ్చేమో,,, అటువంటి వారు బాధ పడవలసిన అవసరం ఉండదని, ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేస్తూ , సోదరీమణులకు ఇచ్చే 33% సీట్లలో నూతనంగా పెరిగే పార్లమెంటు సీట్లతో, భర్తీ కానున్నాయని హరికృష్ణ అన్నారు ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లో 263 సీట్లు ఏర్పడడంతో అందులో ఎస్. సి



లకు 40 అసెంబ్లీ సీట్లు రానున్నాయి అని హరికృష్ణ చెప్పారు. బౌగోళికంగా మార్పులు, చేర్పులు, జరిగి తక్కువ ఓటర్ల సంఖ్యతో నియోజక వర్గ పరిధి తగ్గుతుందని, నియోజక వర్గాల పెంపుతో ఆయా ప్రాంతాలు మరింత అభివృద్ధిని సాధిస్తాయి అని అన్నారు. 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల నాటికి నూతన అసెంబ్లీ, పార్ల మెంటు స్థానాలతో ఎన్నికలు జరిపేందుకు సంబంధిత పునర్విభజన బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెట్టనుండటం తో, దేశ వ్యాప్తంగా హర్షధ్యానాలు వ్యక్తం అవుతున్నాయి అని, కూటమి ప్రభ్యుత్వానికి, అన్ని రాజకీయ పార్టీలకు హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర నాయకులు ఎండీ. మొహిద్దిన్,ఎస్న.కె.జీర్ బాబు ,ఎం విజయ్, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంకా వెంకట్రావు జన్మదిన వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 24** జగయ్యపేట్ట మండలం తిరుమలగిరి గ్రామం లో ని ఈరోజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్న సంకా వెంకట్రావు జన్మదిన వేడుకలు ప్రముఖులు సంకా వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమలగిరి ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణమాచార్యులు వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. వెంకట్రావు నివాసంలో అర్చక బృందం వేద మంత్రాలతో ఆయనకు “ఆశీర్వచనం” పలికారు.స్వామివారి పట్ల ఆయనకున్న భక్తిశ్రద్ధలను కొనియాడుతూ, ఆలయ మర్యాదలతో కూడిన శేషవస్త్రం కప్పి గౌరవించారు. భగవంతుని ప్రసాదాలను అందజేసి, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అర్చకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అర్చక బృందం మరియు ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## లగడపాటి గోపీనాథ్ దశ-దిన కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు తో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు






**ఎన్టీఆర్ జిల్లా మార్చి 24** నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామ యువజన విభాగ అధ్యక్షులు లగడపాటి గోపీనాథ్ దశ-దిన కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు తో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితోపాటు జడ్పిటిసి సభ్యులు గాదెల వెంకటేశ్వర్లు (బాబు) జిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు కొమ్మినేని రవిశంకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దుకూరి సాయి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, నందిగామ పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు రేఖ శ్రీనివాసరావు,పోన్నం కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి దేవినేని రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పోపూరి పూర్ణచంద్రరావు మరియు వైసిపి నాయకులు నివాళులర్పించారు

## మఠం శివాలయం ( సంపూర్ణ కృష్ణ శిలలతో ) పునర్నిర్మాణము కీ ఆలయ నిర్మాణమునకుఁలి తమవంతుగా 1,50,116/- (లక్ష యాభై వేల నూట పదహారు రూపాయలు) విరాళం







**ఎన్టీఆర్ జిల్లా మార్చి 24** జగ్గయ్యపేట పట్టణము పాలేటివొడ్డున వేంచేసియున్న శివపంచాయతన క్షేత్రం మఠం శివాలయం ( సంపూర్ణ కృష్ణ శిలలతో ) పునర్నిర్మాణము సందర్భంగా భక్తులు, జగ్గయ్యపేట వాస్తవ్యు లు నందనమూడి మధు , తమ నూతన గృహ నిర్మాణాన్ని పురస్కరించుకొని వారి ధర్మపత్ని లక్ష్మి మాధవి సామమేతంగా వారి కుటుంబ సభ్యులతో సంయుక్తంగా ఆలయ కమిటీ సభ్యుల ద్వారా ఆలయ నిర్మాణము నకు తమవంతుగా 1,50,116/- (లక్ష యాభై వేల నూట పదహారు రూపాయలు) సహకారం అందచేశారు. వారికి, వారి కుటుంబానికి పంచాయతన సహిత శివయ్య ఒ జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధీశ్వరులు జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారు, శ్రీశ్రీశ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వార్ల దివ్య అనుగ్రహముతో.. వారి కుటుంబానికి ఆశీస్సులు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు, సుఖసంతో షాలతో ఉండాలని ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో మీ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలని కమిటీ వారు మనసారా ప్రార్థిస్తున్నాను అని మఠంశివాలయ ట్రస్ట్ కమిటీ

## జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు తన్నీరు గోపీనాథ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సామినేని



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 24**
జగయ్యపేట్ట పట్టణంలోని ఈరోజు న జగ్గయ్యపేట నియోజకవర్గం,ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను స్వగృహం నందు పెనుగంచిప్రోలు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మరియు మాజీ తిరుపతమ్మ దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యులు తన్నీరు గోపీనాథ్ కి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పెనుగంచిప్రోలు మండల ప్రధాన కార్యదర్శి వినయ్ అభి మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## చింతలపూడి మండలం అల్లిపల్లి పుణ్యక్షేత్ర డైరెక్టర్ మరియు విచారణకర్తలు అయిన రెవ. ఫా. మరియు జోజి జన్మదినోత్సవ వేడుకలు.





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 24** :ఢిల్లీ, ఏలూరు, విజయనగరం బిషప్ గార్ల తో కలిసి పాల్గొన్న చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఈ కార్యక్రమం లో రెవ. ఫా. మరియజోజి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఏలూరు బిషప్ శ్రీ శ్రీ శ్రీ జయరావు పొలిమేర గారికి సన్మానం చేసి అయన ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది, అటుపై మేరీ మాత నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు, ఈ కార్యక్రమం లో ఢిల్లీ,ఏలూరు, విజయనగరం బిషప్ లు, ఫాథర్స్, కన్య స్త్రీలు, ఉపదేసులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.

# చిన్న ఆరోగ్యపు అలవాట్లే పెద్ద జబ్బులకు చెక్ - సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్





**రాయదుర్గం** :సుభ్రత అంటే ఆరోగ్యానికి మొదటి అడుగు అనీ మన రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు పెద్ద వ్యాధులను రాకుండా కాపాడుతాయి” అని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.రాయదుర్గం మండల పరిధిలోని పల్లె పల్లీ గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ఆరోగ్యపు అలవాట్లపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోజనం ముందు ప్రతి సారీ మరియు మరుగుదొడ్డి వెళ్ళి వచ్చిన తర్వాత చేతులు సబ్బుతో కడగడం అత్యంత ముఖ్యమని, దీని ద్వారా సుమారు 80 శాతం వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. రోజుకు రెండు సార్లు పళ్లు తోమడం, ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా తోమడం వల్ల పంటి సమస్యలు దూరమవుతాయని సూచించారు.అలాగే మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని, ఆహారం తాజాగా వండుకొని తీసుకోవాలని సూచించారు. ఈ అలవాట్ల ద్వారా డయేరియా, టైఫాయిడ్, చర్మవ్యాధులు తగ్గుతాయని చెప్పారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అత్యవసరమని, ముఖ్యంగా నీరు నిల్వ కాకుండా చూడడం ద్వారా దోమల పెరుగుదలను నివారించి డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని వివరించారు.పోషకాహారం పై కూడా ఆయన ప్రాధాన్యతను వివరించారు. ప్రతిరోజూ తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలని, జంక్ ఫుడ్ తగ్గించాలని, సమయానికి భోజనం చేయాలని సూచించారు. పిల్లలు మరియు గర్భిణీలు ప్రత్యేకంగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు అరగంట వ్యాయామము చేయాలన్నారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చాలా రకాల సంక్రమణ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, ఏఎన్ఎం ఆది లక్ష్మి, ఎం ఎల్ హెచ్ పీ శ్రీలత, ఆశా కార్యకర్త చౌడమ్మ పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ కాదు జాబ్ లెస్ క్యాలెండర్ ఏఐవైఎఫ్

**లక్షల్లో ఖాళీలు ఉంటే వేళ్లలో ఉద్యోగాల ఏఐవైఎఫ్**
**నిరుద్యోగులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏఐవైఎఫ్**
**వాలంటీర్ వ్యవస్థ నిర్వీర్యం.**
**రోడ్ల మీద పడ్డ వాలంటీర్ కుటుంబాలు**
**నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి**
**డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలను నిర్మూలించలి.**







**రాయదుర్గం** :నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా అనంతపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది అన్ని ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ తెలిపారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోట్రేష్. మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడిందన్నారు. కూటమి ప్రభుత్వం ‘ఉగాది తీపి కబురు’ పేరిట కేవలం 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం యువతను మభ్యపెట్టడమేని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని చెప్పిన వారే అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని విమర్శించారు. డీఎస్సీ పూర్తి స్థాయిలో నిర్వహిస్తామని, ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామని, ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు వాటిని అమలు చేయకపోవడం యువతను మోసం చేయడమేనన్నారు. 10వేల వేతనంతో వాలంటీర్ లను కొనసాగిస్తాం అని చెప్పిన చంద్రబాబు లోకేష్ హామీలు ఏమయ్యాయి అని అడుగుతున్నాం.నిరుద్యోగ సమస్యల పరిష్కారించాలని డీఆర్ఓ మాలోల గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం నీ ఏఐవైఎఫ్ అధ్వర్యంలో అందజేయడం జరిగింది. లేని పక్షంలో దశల వారీగా ఉద్యమాలకు శ్రీకారం చుడతమని కూటమి ప్రభుత్వం కి హెచ్చరిక చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాసు, నిఖిల్ యాదవ్ సురేంద్ర బండారు తేజ, నాయకులు లోకేష్, షమీ ఉల్ల, నవీన్, తేజ, అశోక, ప్రవీణ్,సాయి. తదితరులు పాల్గొన్నారు.


# కనిగిరి మండలంలో వాల్మీకి స్మశాన స్థలం కబ్జాకు గురి - ఆ స్థలాన్ని తిరిగి వాల్మీకులకు కేటాయించాలి వాల్మీకి సంఘం ఆయా ప్రజా సంఘాలు డిమాండ్



**అనంతపురం** :అనంతపురంలోని బహుజన యువసేన రాష్ట్ర కార్యాలయం లో వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు గుత్తి శ్రీధర్ వాల్మీకి,రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ జాతీయ కార్య దర్శి బుటారి అరుణ్ కుమార్, బహుజన , యువసేన రాష్ట్ర అధ్యక్షులు లాయర్ చంద్రా చర్ల హరి, భారతీయ అంబేద్కర్ మిషన్ జాతీయ కార్యదర్శి వాల్మీకి గోపాల్, భారతీయ అంబేద్కర్ మిషన్ జిల్లా అధ్యక్షుడు అక్కులప్ప, భారతీయ అంబేద్కర్ మిషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, తదితర సంఘాల నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కనిగిరి మండలంలోని బోయపాలెం వీధికి చెందిన వాల్మీకి స్మశాన స్థలం గత బ్రిటిష్ ప్రభుత్వం నుంచి దాదాపుగా ఇప్పటివరకు వంద సంవత్సరాలు పైగా వాల్మీకుల స్మశాన స్థలంగా వాడబడేది. అలనాడు ఐదు ఎకరాల 36 సెంట్లు భూమిని ఇనాం భూమిగా వాల్మీకులకు ఇవ్వడం జరిగింది.అప్పటినుంచి ఆ భూమి ని స్మశానానికి వాల్మీకులు వాడుకునేవారు.కానీ ఎన్నో ఏళ్లుగా స్మశానంగా ఉన్న ఈ భూమి కి దగ్గరగా హైవే ఏర్పాటు కావడంతో కొంతమంది కన్ను ఆ భూమి పైన పడి గతంలో నాగార్జున రెడ్డి, భాస్కర్ రెడ్డి వీర్ల పేర్ల మీద 1బి ఆన్లైన్ కావడం జరిగింది.గత మూడు రోజుల క్రితం బోయపాలెం కు చెందిన వాల్మీకి ఆడబిడ్డ బోయ అంజనమ్మ అకాల మృతి చెందడంతో
భూస్థాపన కొరకు మృతదేహాన్ని బంధువులు వాల్మీకి కులం నాయకులు తీసుకెళ్లగా మేము ఆన్లైన్ చేసుకున్నామని కొందరు అక్కడకు చేరుకొని పోలీస్ సిబ్బందితో, స్థానిక మున్సిపాలిటీ, రెవెన్యూ వారితో కలిసి అడ్డుకోవడం జరిగింది.ప్రజాస్వామ్యంలో మనదేశంలో ఉగాది రోజున ఇటువంటి దారుణం జరగడం హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే గాక, వాల్మీకులను అన్ని విధాల ప్రభుత్వాలు అణగదొక్కడమే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. దాదాపుగా బోయఅంజనమ్మ మృతదేహాన్ని పగలు రాత్రి స్మశానం బయటే ఉంచడం జరిగింది.మడిసటి రోజు ఉదయం స్థానిక మున్సిపాలిటీ , పోలీస్, రెవెన్యూ సిబ్బంది అందరూ కలిసి వేరొక స్మశాన వాటికలో దౌర్జన్యంగా భూస్థాపితం చేయడం జరిగింది. ఎంత దారుణమైన విషయమని నల్ల దొరల పాలనలో ఇటువంటి దౌర్జన్యమా! బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ స్వతంత్రాలు ఎక్కడ.ఈ విషయం పైన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించాలి.వాల్మీకులకు న్యాయం జరగాలి. స్మశాన వాటిక స్థలం తిరిగి వాల్మీకులకు అప్పజెప్పాలి.ఆన్లైన్ చేసుకున్న వీరు గత మూడు రోజుల క్రితం వాల్మీకుల స్మశాన స్థలం లోకి వెళ్లి జెసిబి లతో సమాధులను పెకలించి అందులో ఉన్న అస్థిపంజరాలను దగ్గరలోని చెరువుకి తరలించడం చాలా బాధాకరం.అడ్డుకున్న వాల్మీకులను రాజకీయ అండదండలతో పక్కకు ఈడ్చి వేయడం చాలా శోచనీయమన్నారు.ఈ సమస్యపైన రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేయబోతున్నాము అన్నారు.అదేవిధంగా హ్యూమన్ రైట్స్ కువెళ్తామన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపైన స్పందించి వాల్మీకుల స్మశాన స్థలం ను తిరిగి వాల్మీకులకు చెందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# ప్రభుత్వం తక్షణం మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నను కనీస మద్దతు ధర రూ.2400/- కు కొనుగోలు చేయాలి, కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి.

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఏలూరి శివాజీ ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన వైయస్ఆర్ సీపీ నేతలు**
**అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలి...**
**...నష్టపోయిన పంటల వివరాలను వెంటనే సేకరణ పూర్తి చేయాలి.**
**...పంట నష్టపోయిన వరి, మొక్కజొన్న, మామిడి, బొప్పాయి, అరటి రైతులను వెంటనే గుర్తించి నష్టపరిహారం అందజేయాలి.**







**ఎన్టీఆర్ జిల్లా మార్చి 24** జగ్గయ్యపేట నియోజకవర్గంలో అకాల వర్షాలకు, తీవ్రమైన పెనుగాలులకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా కి జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఏలూరి శివాజీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18వ తేది బుధవారం సాయంత్రం జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో విపరీతమైన వర్షంతో కూడిన ఈదురు గాలులకు మొక్కజొన్న, వరి,మామిడి, బొప్పాయి అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని.అదే విధంగా ప్రభుత్వం తక్షణం మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నను కనీస మద్దతు ధర రూ.2400/- కు కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటల వివరాలను వెంటనే సేకరణ పూర్తి చేయాలని కోరారు.
వారితో పాటుగా రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వి రాజ్, జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు భైరబోయిన బాబు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
గురువారం, మార్చి 26, 2026




# అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టిన బ్యూటీ

టీమ్ ఇండియా స్టార్ ఆల్-రౌండర్ హార్దిక్ పాండ్యా సోదరుడు, ఆర్సీబీ స్టార్ ఆటగాడు క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా (మార్చి 24) పలువురు క్రికెటర్లు శుభాకాంక్షలు తెలిపారు. అయితే బర్త్‌డే రోజు సొంత తమ్ముడి వల్లే క్రునాల్ కలత చెందాడని అంటున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభం కాబోతోంది. ఇప్పటికే పాండ్యా బ్రదర్స్ తమ జట్లతో కలిసి ప్రాక్టీస్ మొదలెట్టేశారు. అయితే క్రునాల్ పాండ్యా పుట్టినరోజు సందర్భంగా తమ్ముడు హార్దిక్ పాండ్యా శుభాకాంక్షలు తెలపకపోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వారిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని చర్చ జరుగుతోంది.క్రునాల్ పాండ్యా పుట్టినరోజున, అతని భార్య పంఖురి శర్మ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ షేర్ చేసి అతనికి శుభాకాంక్షలు తెలిపారు. “నీ మనసు, నీ ప్రేమ, అన్నీ నాకు తెలుసు. ఆ విషయాన్ని నీకు గుర్తు చేయాలను కుంటున్నాను. నువ్వు చాలా అందమైన జీవితాన్ని గడిపావు. కుటుంబం, క్రికెట్‌తో సహా ప్రతీదాన్నీ నువ్వు ప్రశాంతంగా, ధైర్యంగా నిర్వహిస్తావు,” అని పంఖురి శర్మ పోస్ట్ చేసింది. భార్య పంఖురి శర్మ పెట్టిన ఎమోషనల్ పోస్ట్‌కు భర్త కృనాల్ పాండ్యా కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ క్రమంలో కృనాల్ పాండ్యా సోదరుడు హార్దిక్ పాండ్యా అసలు ఎక్కడున్నాడనే ప్రశ్న తలెత్తుతోంది. ఎందుకంటే ప్రతి ఏటా కృనాల్ పాండ్యా పుట్టినరోజున అందరూ సంతోషంగా కలిసి ఉంటారు. కానీ ఈసారి హార్దిక్ పాండ్యా కనీసం విషెస్ చెప్పలేదని ఫ్యాన్స్ అంటున్నారు. హార్దిక్ పాండ్యా వదిన పంఖురి శర్మ పోస్ట్ చేసిన ఫోటో తర్వాత, ‘హార్దిక్ పాండ్యా ఎక్కడ’, ‘అతను క్రునాల్ పాండ్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఎందుకు చెప్పలేదు’ వంటి ప్రశ్నలను అభిమానులు అడుగుతున్నారు. ఈలోగా, హార్దిక్ పాండ్యా సోషల్ మీడియా ఖాతాలను కూడా పరిశీలించగా, అతను క్రునాల్ పాండ్యాకు ఒక్క శుభాకాంక్షలు కూడా చెప్పలేదని స్పష్టమవుతోంది. ఒకప్పుడు వాళ్లిద్దరూ తమ పుట్టినరోజులను కలిసి జరుపుకునేవారు. చాలా కార్యక్రమాలలో ఇద్దరూ కలిసే కనిపించేవారు. కానీ హార్దిక్ జీవితంలోకి మహికా శర్మ వచ్చినప్పటి నుండి, ఆ ఇద్దరు సోదరుల మధ్య మనస్పర్థలు వచ్చాయని వదంతులు వస్తున్నాయి. పాండ్యా సోదరుల మధ్య పెద్ద గొడవ జరిగిందని సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది. కానీ ఈ గొడవకు ఖచ్చితమైన కారణం తెలియరాలేదు.




# ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతా..

**• టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ**

ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్ డౌన్ కొనసాగుతున్న వేళ క్రికెట్ ప్రపంచంలో అభిమానులును ఓ ప్రశ్న వెంటాడుతోంది. అదే ‘ఎంఎస్ ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ సీజనా’ అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మదిలో మెదులుతోంది. 44 ఏళ్ల వయస్సులో తన 19వ ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో ధోనీ రిటైర్మెంట్‌పై గత కొన్నాళ్లుగా ఊహాగానాలు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ విషయంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ధోనీ భవిష్యత్తు గురించి మీడియా ప్రతినిధులు సౌరవ్ గంగూలీని ప్రశ్నించగా.. ఆయన చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. “ధోనీ ఏం చేయాలో నేను ధోనీకే చెబుతాను కానీ మీడియాకు కాదు’ అంటూ గంగూలీ స్పష్టం చేశారు. దీనిపై తానే స్వయంగా ఎంఎస్ ధోనీతో పర్సనల్‌గా మాట్లాడతానని దాదా సంకేతాలిచ్చాడు. దీంతో ధోనీ రిటైర్మెంట్ ప్లాన్ పై గంగూలీకి ముందే తెలుసా.. అనే చర్చ మొదలైంది.ప్రముఖ వ్యాఖ్యాత ఆకాష్ చోప్రా మాత్రం ఈ సీజనే ధోనీకి ఆఖరిదని బలంగా నమ్ముతున్నాడు. దీనికి ప్రధాన కారణం సంజూ శాంసన్ సీఎస్కేలోకి రావడం. సీఎస్కే రవీంద్ర జడేజా, సామ్ కరన్‌లను ఇచ్చి రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను రూ.18 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

సంజూ శాంసన్ ఇప్పుడు ధోనీ వారసుడిగా సిద్ధంగా ఉన్నాడని.. వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా సంజూనే తీసుకునే అవకాశం ఉందని ఆకాష్ చోప్రా విశ్లేషించాడు. ఎంఎస్ ధోనీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్ గా మాత్రమే కనిపిస్తే.. ఇదే ఆయనకు వీడ్కోలు పలకడానికి సరైన సమయమని ఆకాష్ చోప్రా పేర్కొన్నాడు.ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి స్థాయిలో రుతురాజ్ గైక్వాడ్ టీంగా మారిపోయింది. జట్టు యాజమాన్యం కూడా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయుష్ మాత్రే, ప్రశాంత్ వీర్ వంటి యువ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. ఇటీవల జరిగిన ‘ROAR 26’ ఈవెంట్‌లో ధోనీ స్వయంగా సంజు శాంసన్, శివమ్ దూబేలను గౌరవించడం చూస్తుంటే.. నాయకత్వ బాధ్యతలను తన వారసులకు అప్పగించే ప్రక్రియ మొదలైందని స్పష్టమవుతోంది. ఎంఎస్ ధోనీ ఈ సీజన్ లో మెంటర్-కమ్-ప్లేయర్ పాత్రలో కనిపిస్తారా లేదా తనదైన శైలిలో హెలికాప్టర్ షాట్లతో కెరీర్‌ను ఘనంగా ముగిస్తారా అనేది మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది.

# దక్షిణాఫ్రికాదే టీ20 సిరీస్..

**- ఐదో టీ20లో న్యూజిలాండ్‌పై ఘన విజయం**




సొంత గడ్డపై న్యూజిలాండ్ జట్టుకు పరాభవం ఎదురైంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా కైవసం చేసుకుంది. బుధవారం క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 33 పరుగుల తేడాతో న్యూజిలాండ్ జట్టుపై గెలుపొందింది. తద్వారా టీ20 సిరీస్‌ను 3-2తో గెలుపొందింది.ఐదో టీ20 మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్‌హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టగా.. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ టీమ్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24), డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్‌లు తలా రెండు వికెట్లు సాధించారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

# ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా ఆర్యమన్ బిర్లా



ఐపీఎల్ చరిత్రలోనే ఓ సరికొత్త అధ్యాయం మొదలైంది. క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన జట్లలో ఒకటైన ఆర్సీబీ యాజమాన్యం మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం సుమారు 1.78 బిలియన్ డాలర్ల(రూ.16 వేల కోట్లకు పైగా) భారీ మొత్తాన్ని వెచ్చించి ఈ జట్టును కొనుగోలు చేసింది. బ్రిటన్‌కు చెందిన డయాజియో అనుబంధ సంస్థ ‘యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్’ నుంచి ఆర్సీబీ పురుషుల, మహిళల జట్లపై పూర్తి 100 శాతం వాటాను ఈ కన్సార్టియం సొంతం చేసుకుంది. ఈ భారీ ఒప్పందంతో ఐపీఎల్ జట్ల విలువ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది.ఈ కీలక మార్పు తర్వాత ప్రఖ్యాత పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమారుడు ఆర్యమన్ బిర్లా(28) ఆర్సీబీ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆర్యమన్ బిర్లా కేవలం వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మాత్రమే కాదు.. ఆయనకు క్రికెట్‌తో అనుబంధం ఉంది. మధ్యప్రదేశ్ తరఫున ఫస్ట్-క్లాస్ క్రికెట్ ఆడిన అనుభవం ఆర్యమన్ బిర్లాకు ఉంది. ఈడెన్ గార్డెన్స్‌లో బెంగాల్ జట్టుపై సెంచరీ సాధించిన రికార్డు కూడా ఆయన పేరిట నమోదైంది. ప్రస్తుతం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్‌తో కలిసి గతంలో ఆయన డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం విశేషం.ఆర్యమన్ బిర్లా ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. 2018 ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఆయనను రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే ఆ సమయంలో ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. 2020లో తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా క్రికెట్ నుంచి విరామం తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ తనను తాను అర్థం చేసుకోవడానికి ఆ విరామం తీసుకున్న ఆర్యమన్ బిర్లా.. ఇప్పుడు తన తండ్రి వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తూనే.. ఏకంగా ఓ ఐపీఎల్ జట్టుకే అధిపతిగా తిరిగి రావడం క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ కొనుగోలులో ఆదిత్య బిర్లా గ్రూప్‌తో పాటు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, అమెరికాకు చెందిన డేవిడ్ బ్లిట్జర్ ‘బోల్డ్ వెంచర్స్’, బ్లాక్‌స్టోన్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ భాగస్వాములుగా ఉన్నాయి. క్రీడలు, మీడియా, వ్యాపార రంగాలలో ఉన్న అనుభవాన్ని రంగరించి ఆర్సీబీని అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టాలని వీరు భావిస్తున్నారు. ఆర్సీబీ ఎదుగుదలలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆర్యమన్ బిర్లా పేర్కొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్ వాటా దక్కించుకున్న షేన్ వార్న్




రాజస్థాన్ రాయల్స్ విక్రయంతో ఆస్ట్రేలియా దిగ్గజం, దివంగత క్రికెటర్ షేన్ వార్న్ కుటుంబానికి భారీ జాక్‌పాట్ తగిలింది. ఫ్రాంచైజీ విక్రయించగా వచ్చిన మొత్తంలో వార్న్ ఫ్యామిలీకి 3 శాతం వాటా దక్కనుంది. దీంతో అతడి కుటుంబానికి రూ.400ం కోట్లు దక్కనున్నాయి. 2008 ఐపీఎల్ తొలి సీజన్‌కుగానూ రాజస్థాన్ రాయల్స్ షేన్ వార్న్‌ను దక్కించుకుంది. అతడు 2008-2011 మధ్య కాలంలో నాలుగు సీజన్లపాటు రాజస్థాన్‌కు ఆడాడు. ఈ సమయంలో వార్న్ మొత్తం రూ.9.35 కోట్ల శాలరీ అందుకున్నాడు. అయితే శాలరీతోపాటు రాజస్థాన్‌కు ఆడినన్ని రోజులు ఫ్రాంచైజీ నుంచి ఏటా 0.75 శాతం వాటా దక్కించుకున్నాడు. అలా ఆర్ఆర్ తరఫున నాలుగు సీజన్లు ఆడిన వార్న్‌కు మొత్తం 3 శాతం వాటా దక్కింది. గత 18ఏళ్లుగా వాటా అలాగే కొనసాగుతూ వచ్చింది. తాజాగా రాజస్థాన్ ఫ్రాంచైజీని విక్రయించారు. ఈ మొత్తం ఫ్రాంచైజీని అమెరికాకు చెందిన వ్యాపారవేత్త కల్ సోమానీకు చెందిన కన్సార్షియం రూ.15,300 కోట్ల ధరకు ఈ ఫ్రాంచైజీని దక్కించుకుంది. దీంతో ఈ 3 శాతం వాటా విలువ కూడా అమాంతం పెరిగింది. అందులో సుమారు రూ.460 కోట్ల దాకా వార్న్ కుటుంబానికి అందుతాయని ప్రచారం సాగుతోంది. అయితే రాజస్థాన్ విక్రయం డీల్‌కు బీసీసీఐ ఆమోదం తెలుపాల్సి ఉంది.ఐపీఎల్ టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా వార్న్ పేరిట అరుదైన రికార్డు ఉంది. తొలి సీజన్ (2008)లోనే రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అతడు జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఫైనల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై రాజస్థాన్ విజయం సాధించింది. ఆ సీజన్‌లో అతడు 15 మ్యాచ్‌ల్లో 19 వికెట్లతో రాణించాడు. ఆ తర్వాత మూడు సీజన్లపాటు ఐపీఎల్ ఆడాడు. 2011 తర్వాత ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. ఓవరాల్‌గా వార్న్ ఐపీఎల్‌లో 54 మ్యాచ్‌ల్లో 57 వికెట్లు పడగొట్టాడు.వార్న్‌కు ముగ్గురు పిల్లలున్నారు. ఒకవేళ రాజస్థాన్ నుంచి ఈ షేర్ దక్కితే అది తమ పిల్లలకు చేరే అవకాశం ఉంది. వార్న్ తన భార్య సిమోన్ కల్లహన్‌కు 2005లో విడాకులు ఇచ్చాడు. దీంతో వాళ్ల 10ఏళ్ల వివాహ బంధానికి తెరపడింది. ఇక 52ఏళ్ల వయసులో వార్న్ 2022 మార్చి 04న గుండెపోటుతో మరణించాడు.

# ఐపీఎల్ నుంచి బెన్ డకెట్ అవుట్: ఢిల్లీ క్యాపిటల్స్‌కు బిగ్ షాక్..



ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్‌డౌన్ కొనసాగుతున్న వేళ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ బెన్ డకెట్ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంతో టోర్నమెంట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడంతో బెన్ డకెట్ ఐపీఎల్ కెరీర్ ప్రమాదంలో పడింది.ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రూ.2 కోట్ల భారీ ధరకు బెన్ డకెట్‌ను కొనుగోలు చేసింది. టాపార్డర్‌లో జట్టుకు బలాన్నిస్తాడని భావించిన నేపథ్యంలో బెన్ డకెట్ అనూహ్య నిర్ణయాన్ని తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ సీజన్ కోసం డకెట్ తనను తాను శారీరకంగా, మానసికంగా సిద్ధం చేసుకోవాలని.. అందుకే ఈ సీజన్ ఆడటం లేదని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు.బీసీసీఐ గతేడాది ప్రవేశపెట్టిన కఠిన నిబంధనల ప్రకారం.. వేలంలో అమ్ముడుపోయిన ఏ విదేశీ ఆటగాడైనా, సరైన వైద్య కారణాలు లేకుండా టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకుంటే వారిపై రెండేళ్ల పాటు నిషేధం విధిస్తారు.

ఈ నిబంధన అమలైతే బెన్ డకెట్ ఐపీఎల్ 2026తో పాటు 2027, 2028 వేలంలో కూడా పాల్గొనే అవకాశం ఉండదు. బెన్ డకెట్ నేరుగా 2029 ఐపీఎల్ సీజన్‌లోనే మళ్లీ ఎంట్రీ ఇవ్వగలడు. గతంలో హ్యారీ బ్రూక్ కూడా ఇలాంటి చర్యలనే ఎదుర్కోవడం గమనార్హం.తన నిర్ణయంపై స్పందిస్తూ బెన్ డకెట్ భావోద్వేగపూరిత పోస్ట్ చేశాడు. “ఇది చాలా కఠినమైన నిర్ణయం. ఇంగ్లండ్ తరఫున ఆడటమే నా మొదట ప్రాధాన్యత. అంతర్జాతీయ సీజన్ కంటే ముందు నేను శారీరకంగా, మానసిక దృఢంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఢిల్లీ ఫ్రాంచైజీకి, అభిమానులకు కలిగిన ఇబ్బందికి క్షమాపణలు కోరుతున్నాను.” అని బెన్ డకెట్ పేర్కొన్నాడు.

## జూనియర్ ఎన్టీఆర్ కోసం మొదట 'లవ్ స్టోరీ'.. కొడాలి నాని ఎంట్రీతో మారిన కథ



టాలీవుడ్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ అంటేనే హై-వోల్టేజ్ యాక్షన్ సీన్లు, పవర్ ఫుల్ డైలాగులు గుర్తొస్తాయి. జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'ఆది' సినిమా వెనుక ఉన్న ఒక కథ గురించి ఆయన తాజాగా వివరించారు. వినాయక్ తన కెరీర్ ఆరంభంలో తారక్ కోసం ఒక క్యూట్ లవ్ స్టోరీని సిద్ధం చేశారట. అప్పట్లో తారక్ ఇమేజ్‌ను బట్టి ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ తీస్తే బాగుంటుందని ఆయన భావించారట.వినాయక్ తారక్‌కు కథ చెబుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కొడాలి నాని జోక్యం చేసుకుని.. "మా హీరోతో లవ్ స్టోరీ వద్దు. మాస్ జనాన్ని ఊపేసే ఒక పక్కా కమర్షియల్ సినిమా తీయండి" అని సూచించారట. ఆ మాట వినాయక్ ఆలోచనా దృక్పథాన్ని మార్చేసింది. వెంటనే లవ్ స్టోరీని పక్కన పెట్టి, రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో 'ఆది' కథను సిద్ధం చేశారట.'ఆది' సినిమాతోనే తారక్ ఒక కంప్లీట్ మాస్ హీరోగా ఎదిగారు. 'అమ్మ తోడు.. అడ్డంగా నరికేస్తా' అనే డైలాగ్ అప్పట్లో ఒక ఊపు ఊపింది. 2002లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడమే కాకుండా, వినాయక్ ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టింది.

## సీనియర్ హీరోల యంగ్ స్ట్రాటజీ!



టాలీవుడ్ లో ఇప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు సీనియర్ హీరోలు కేవలం అనుభవజ్ఞులైన దర్శకులతోనే పనిచేయడానికి మొగ్గు చూపేవారు. కానీ మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోవడానికి సీనియర్ స్టార్లు యంగ్ డైరెక్టర్ల వైపు చూస్తున్నారు. ఈ యంగ్ స్ట్రాటజీ టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులకు పునాది వేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ విషయంలో ముందు వరుసలో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు చిత్రంతో 400 కోట్ల వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటారు.తాజాగా చిరంజీవి దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ కల్ట్ చిత్రం చేయడానికి రెడీ అవుతున్నారు. దర్శకుడిగా శ్రీకాంత్ కు ఇది మూడవ చిత్రం మాత్రమే. అయినా అన్నయ్య ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తన మార్క్ హిట్ ఇస్తాడు? అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పించడం అన్నది మరో ఎత్తు. ఈ ఛాన్స్ తో చిరంజీవి కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో మరో సినిమా చేస్తున్నారని క్లారిటీ వచ్చేసింది. అలాగే నటసింహ నందమూరి బాలకృష్ణ కూడా పంథా మార్చుకున్నారు. వరుస హిట్లతో దూసుకుపోతున్న బాలయ్య తన 112వ సినిమా కోసం సరిపోదా శనివారం ఫేమ్ వివేక్ ఆత్రేయకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. క్లాస్ కథలు రాసే వివేక్ ఆత్రేయ బాలయ్య కోసం ఓ పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్ 2027 సమ్మర్ కానుకగా విడుదలయ్యే అవకాశం ఉంది. బాలయ్య మాస్ ఇమేజ్‌కు వివేక్ ఇంటెలిజెంట్ స్క్రీన్‌ప్లే తోడైతే బాక్సాఫీస్ వద్ద జాతరే. అక్కినేని నాగార్జున తొలి నుంచి కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో ముందుంటారు. తాజాగా తన ప్రతిష్టాత్మక 100వ సినిమా బాధ్యతలను కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ కార్తీక్ తంగవేలుకు అప్పగించిన సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ కి పెద్దగా అనుభవం లేదు. తొలి సినిమా కూడా భారీ విజయం సాధించింది లేదు.కానీ నాగ్, కార్తీక్ కథను, మేకింగ్ ను నమ్మి ముందుకెళ్తున్నారు. ల్యాండ్ మార్క్ చిత్రాన్నే కార్తీక్ చేతుల్లో పెట్టారంటే యంగ్ మేకర్ ని కింగ్ ఎంతగా నమ్ముతున్నారు? అన్నది అద్దం పడుతుంది. నాగ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే చిత్రమవుతుందని అభిమానులంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విక్టరీ వెంకటేష్ కూడా ఈ యంగ్ డైరెక్టర్ల రేసులో వెనుకబడలేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం పూర్తి చేసిన వెంటనే తన ఫేవరెట్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. దగుబాటి - నందమూరి హీరోలను ఒకే తెరపై చూపించడం అనీల్ కు ఇదే తొలిసారి. 2027 సంక్రాంతికి ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నారు. మొత్తానికి టాలీవుడ్ సీనియర్ హీరోలు తమ అనుభవాన్ని యంగ్ డైరెక్టర్ల కొత్త ఆలోచనలతో జోడించి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఈ మార్పు కేవలం వసూళ్లకే కాకుండా తెలుగు సినిమా పరిధిని పెంచడానికి కూడా దోహదపడుతోంది.

## దుల్కర్ సల్మాన్ గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించిన శృతి హాసన్

వెండితెరపై స్టార్ కిడ్స్‌గా అడుగుపెట్టిన శృతి హాసన్, దుల్కర్ సల్మాన్ తమకంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. మరోవైపు, వీరి మధ్య చిన్నప్పటి నుంచే ఒక వింతైన స్నేహం ఉందన్న విషయం తాజాగా బయటపడింది. వీరిద్దరూ చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి... దుల్కర్‌తో తనకున్న స్పెషల్ మెమొరీస్‌ను పంచుకున్నారు.తామిద్దరూ చెన్నైలోని రెండు వేర్వేరు ప్రముఖ పాఠశాలల్లో క్లాస్‌మేట్స్‌గా ఉన్నామని, స్టార్ కిడ్స్ అనే ఫీలింగ్ లేకుండా చాలా సాధారణంగా పెరిగామని శృతి చెప్పుకొచ్చారు. స్కూల్లో ఉన్నప్పుడు దుల్కర్ తనను 'సోంబి' అని పిలిచి ఆటపట్టించేవాడట. దానికి కారణం.. అప్పట్లో స్కూల్ ఫంక్షన్‌లో శృతి 'సోంబి' అనే పాటను పాడటమే. ఆ పాట విన్నప్పటి నుంచి దుల్కర్‌కు ఆమె పేరు 'సోంబి' అయిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, స్కూల్లో ఉన్న చాలామంది పిల్లలకు ఆమె పేరు శృతి అని కూడా తెలియదట. కేవలం 'కమల్ హాసన్ కూతురు' అని మాత్రమే గుర్తుంచుకునేవారని నవ్వుతూ గుర్తు చేసుకున్నారు.చిన్నప్పుడు క్లాస్‌మేట్స్‌గా అల్లరి చేసిన ఈ ఇద్దరూ, ఇప్పుడు పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో కలిసి నటించబోతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ సరసన శృతి హాసన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని సమాచారం.





## రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలి : పవన్ కల్యాణ్



'పెద్ది' సినిమా షూటింగ్ సమయంలో ప్రముఖ నటుడు రామ్‌చరణ్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. సినిమా చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్ గాయపడ్డారని తెలిసిందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు జనసేన పార్టీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది.రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయాలని చిత్ర నిర్మాతలు భావిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్‌కు స్వల్పగాయమైంది. ఆయన కంటి సమీపంలో చిన్న గాయం అయినట్లు తెలుస్తోంది. చిన్న గాయమేనని, కొన్నిరోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని తెలుస్తోంది. రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## వయసు కాదు కెమిస్ట్రీ ముఖ్యం.. అక్షయ్ కుమార్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన రాబోయే చిత్రం 'భూత్ బంగ్లా'లో కథానాయిక వామిక గబ్బితో నటిస్తున్న విషయంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. తనకంటే వయసులో చాలా చిన్నవారైన హీరోయిన్లతో రొమాన్స్ చేయడంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ విమర్శలపై మాట్లాడుతూ.. సినిమాల్లో పాత్రల మధ్య కెమిస్ట్రీనే ప్రధానం తప్ప వయసు కాదని అక్షయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. కథ, దర్శకుడి విజన్ ప్రకారమే నటీనటుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక నటుడిగా విభిన్నమైన పాత్రలు పోషించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రేక్షకులు సినిమాను వినోద సాధనంగానే చూడాలని కోరారు.గత కొంతకాలంగా అక్షయ్ కుమార్ తన చిత్రాల్లో తన కంటే 20-30 ఏళ్లు చిన్నవారైన హీరోయిన్లతో నటిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఇప్పుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో వస్తున్న 'భూత్ బంగ్లా'లో కూడా యువ నటి వామిక గబ్బి హీరోయిన్‌గా ఎంపికవడంతో ఈ చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. చాలా కాలం తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో హారర్ కామెడీ జానర్‌లో 'భూత్ బంగ్లా' చిత్రం రాబోతోంది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'భూల్ భులైయా' తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండబోతోందని ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అక్షయ్, వామికతో పాటు ప్రముఖ హాస్యనటులు పరేష్ రావల్, రాజ్ పాల్ యాదవ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## హైదరాబాద్‌లో వెలసిన 'వారణాసి'..

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఒక భారీ సెట్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసిలోని గంగా నది తీరాన్ని, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా ఈ సెట్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో ఒక కీలకమైన సన్నివేశాన్ని వారణాసి నేపథ్యంలో చిత్రీకరించేందుకు రాజమౌళి ఈ ఏర్పాట్లు చేస్తున్నారని సినీ వర్గాల సమాచారం. తన సినిమాలలో లొకేషన్లకు, సెట్టింగులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే రాజమౌళి, ఈసారి కూడా తన మార్క్‌ను చూపిస్తున్నారు. ప్రపంచ యాత్ర (గ్లోబ్ ట్రాటింగ్) నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథ అయినప్పటికీ, అందులో భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా వారణాసిని జోడించడం విశేషం.ఈ సినిమాలో మహేశ్ బాబు ఒక సాహసికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇందుకోసం ఆయన ఇప్పటికే పొడవాటి జుట్టు, గడ్డంతో సరికొత్త మేకోవర్‌లో సిద్ధమయ్యారు. ఆయన న్యూ లుక్ ఫొటోలు కూడా గతంలో వైరల్ అయ్యాయి. ప్రస్తుతం తన పాత్రకు అవసరమైన ఫిజిక్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com